## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు

సంపుటి : 02 సంచిక : 244 బుధవారం 13- 05 - 2026 పేజిలు : 4 వెల. 2/-



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


రాష్ట్ర మాజీసైనికుల సంక్షేమం లో రాష్ట్ర వ్యాప్తంగా ఒక పునాది వేసిన మన రాష్ట్ర మాజీసైనికుల లీగ్ అధ్యక్షులు రెడ్డి వర ప్రసాద్ గారి విషయం మీకందరికీ తెలిసినదే.
ఎంతో మంది తమ తమ కుటుంబ కలహాలతో మరియు సమాజం లో తమ ఆస్తుల ఆక్రమణ విషయం లో న్యాయం కోసం మన ముఖ్యలయానికి వచ్చిన వారు ఎంతో మంది ఉన్నారు. పరిష్కరించినవి చాలా ఉన్నాయి. వాటిలో ఒకటి జుజనూ కార్యాలయం లో పనిచేస్తున్న మాజీసైనికుని భార్య నాగమణి కి స్థలం సంబంధించిన విషయం. తన స్థలం తనకు దొరికేలా సహాయం చేసినందుకు తాను ధన్యవాదములు తెలిపారు.
ఈ విధంగా మాజీసైనికుల సమస్యల లో పోరాడాలని ఆసక్తి గల వారికి చేయూత నిస్తుంది క్రైమ్ కౌంటర్ దిన పత్రిక. ఈ పత్రిక నందు నేను బ్యూరో గా చేరి పనిచేస్తున్నాను. న్యాయం కోసం జరిగే పోరాటంలో పాత్రికేయం ఒక మాధ్యమం. న్యాయ పోరాటం లో పాత్రికేయుల వెనుక వెన్నంటి మీకు పూర్తి సపోర్ట్ ఇస్తుంది క్రైమ్ కౌంటర్ దిన పత్రిక.
న్యాయవాదులు, ఇంటలిజెన్స్ విభాగం లో పనిచేసినవారు, అధికారులు, ఇంజనీర్ లు ఇంకా అనేక విభాగాల నందు అనుభవం గలవారి సమూహం మన క్రైమ్ కౌంటర్ దిన పత్రిక.
ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ న్యాయం కోసం నిరంతర పోరాటం లో అహర్నిశలు శ్రమిస్తున్న యాజమాన్యమే మన క్రైమ్ కౌంటర్ దినపత్రిక. రాష్ట్రం లో గల 28 జిల్లాలనుండి న్యాయం కోసం పోరాడే యోధుల కాలలకు సాకారమే మన క్రైమ్ కౌంటర్ దిన పత్రిక.
ఈ క్రైమ్ కౌంటర్ దిన పత్రిక నందు స్టాఫ్ గా పనిచేయాలని ఆసక్తి గలవారు 8121572499 కి కాల్ చేసి చేరగలరు.
క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ వర ప్రసాద్ గారు - 091 98497 07349.
ధన్యవాదములు.



## విజయ్‌కు మద్దతు ప్రకటించిన రెబల్ వర్గం!

**చెన్నై, మే 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడు కొత్త ముఖ్యమంత్రి విజయ్ పార్టీ తన బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, నిలువునా చీలిపోయింది. పార్టీ సీనియర్ నేతలు సి.వి. షణ్ముగం, ఎస్.పి. వేలుమణి నేతృత్వంలోని రెబల్ వర్గం ముఖ్యమంత్రి విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది.
పార్టీ జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి పై షణ్ముగం వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రత్యర్థి పార్టీ అయిన సాయం తో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించా రని, ఇది పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమని వారు

2 లో

# విద్యార్థుల కలలను బీజేపీ ప్రభుత్వం కాలరాసింది


**మే 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లక్షల మంది కష్టాన్ని, కలల్ని బీజేపీ ప్రభుత్వం ఛిద్రం చేసిందని విమర్శించారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, యువత భవిష్యత్తును కాలరాసే నేరమని ఆరోపించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో రాహుల్ గాంధీ ఓ ట్వీట్ చేశారు దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగాలు, ఎన్నో కుటుంబాల ఆశలు ఈ అవినీతి పాలన వల్ల నాశనమయ్యాయని రాహుల్ గాంధీ అన్నారు. కొంతమంది తండ్రులు అప్పులు చేశారని, తల్లులు తమ నగలు అమ్మారని, లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివారని, అయితే పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో అవినీతి వారికి



శాపంలా మారాయని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుం టోందని, నిజాయతీగా చదివిన విద్యార్థులే శిక్ష అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

2 లో

# ట్రాన్స్‌జెండర్ సంక్షేమానికి ఏపి ప్రభుత్వం కీలక నిర్ణయం



**అమరావతి, మే 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం–2019 ప్రకారం ఈ నియామకాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.
ప్రాంతాల వారీగా కలెక్టర్ల నియామకం
రాష్ట్రంలోని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించేలా కలెక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేసింది. విశాఖపట్నం కలెక్టర్‌ను ఆంధ్ర ప్రాంతానికి ప్రతినిధిగా నియమించగా, తిరుపతి కలెక్టర్‌ను రాయలసీమ ప్రాంతానికి ప్రతినిధిగా నియమించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రాంతీయ స్థాయిలో ట్రాన్స్‌జెండర్ సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.
ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం..
ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డులో నామినేట్

2 లో

## దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు ..

**ఇంటర్నెట్ డెస్క్:** దేశవ్యాప్తంగా ఈ నెల 3న నిర్వహించిన నీట్ 2026 పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. రాజస్థాన్‌లో పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలో కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని తెలిపింది. పేపర్ లీక్ కేసును దర్యాప్తు చేయడానికి సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్)కి అప్పగించింది. విద్యార్థులు ఇప్పటికే 2026 కోసం చేసిన రిజిస్ట్రేషన్ అలాగే కొనసాగుతుందని తెలిపింది. ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లోనే మళ్లీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించింది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, అదనంగా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేసింది.
కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డ్ వివరాలు అన్నీ కేవలం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ప్రకటిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, ఫేక్ మెసేజ్‌లను నమ్మవద్దని హెచ్చరించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు కేవలం అధికారిక సమాచారాన్నే అనుసరించాలని సూచించింది.

## విజయవాడలో అగ్నిప్రమాదం.

**విజయవాడ, మే 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడలోని పటమటలంక ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రత్యూష అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎండల తీవ్రత కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగి ఏసీ అవుట్‌డోర్ యూనిట్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం. అనంతరం ఆ మంటలు పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్‌కు వ్యాపించడంతో భారీ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

2 లో

## రైతులకు అన్యాయం జరిగితే సహించబోం: మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, మే 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రొయ్యల ఫీడ్ ధరలను కొన్ని ఫీడ్ కంపెనీలు పెంచడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో చర్చించకుండా ధరలు పెంచడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. వనామీ ఫీడ్‌పై రూ. 8, టైగర్ ఫీడ్‌పై రూ. 10లు కొన్ని ఫీడ్ కంపెనీలు పెంచాయని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) అమరావతి వేదికగా మంత్రి అచ్చెన్నాయుడు

2 లో





## రాయలసీమకు నేడు చంద్రబాబు వల్లే సాగునీరు

**పశ్చిమగోదావరి జిల్లా,మే 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాయలసీమను సీఎం చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ఏపీ మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ వ్యాఖ్యానించారు. రాయలసీమకు

2 లో

## జగన్ అండ్ కోపై మంత్రి ధ్వజం

**కృష్ణా జిల్లా మచిలీపట్నం, మే 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (మంగళవారం) మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడి చూపు రాష్ట్రంపై పడకూడదని నాడు




ఆయన తండ్రే తరిమేశారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివే

2 లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి!!



**పెద్దవడుగూరు, మే12: -క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండలంలోనిపలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని వంకవీధి,పీర్ల చావిడి వద్ద మరియు హై స్కూల్ వద్ద ఉన్న హనుమాన్ ఆలయాలు హనుమాన్ నామ స్మరణతో మారుమోగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు మల్లేపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఉదయం నుంచి భక్తులతో కీటకిటలాడింది. జయంతి పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి ఉత్సవ విగ్రహంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహకులు ఏర్పాటు చేశారు. హిందూ పురాణాల ప్రకారం, శ్రీరాముని భక్తుడు హనుమంతుడు. ఆంజనేయుడిని ఆరాధించిన వారికి సకల పాపాలు తొలగిపోయి విముక్తి లభిస్తుందని పండితులు తెలిపారు.

## ఉపాధి హామీకి తలనొప్పిగా మారిన ఫేస్ రీడింగ్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఉపాధి హామీ కూలీలు పనికి హాజరైనట్లు గుర్తించటం కొత్తగా ఫేస్ రీడింగ్ తో వచ్చిన విధానం. కూలీలు పనికి హాజరైనట్లు ఫేస్ రీడింగ్ ద్వారా అధికారులు నమోదు చేస్తారు. అయితే కొన్ని చోట్ల సిగ్నల్స్ అందక టవర్లు లేక అధికారులు సతమతమవుతున్నారు. రాష్ట్రంలో కూడా కొన్నిచోట్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఇదే తంతు జరుగుతుంది దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కూలీలు కోరుతున్నారు. పెదకూరపాడు మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీ ఓ కోటమ్మ.

## మాచర్ల పట్టణ సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ నజీర్ బేగ్.




**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణ సిఐగా మహమ్మద్ నజీర్ బేగ్ నూతన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సీఐ మహమ్మద్ నజీర్ బేగ్ మాట్లాడుతూ, మాచర్ల పట్టణంలో చట్టం మరియు శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజలకు భయం లేకుండా జీవించే వాతావరణాన్ని కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అక్రమ కార్యకలాపాలు, జూదం,బెట్టింగ్, మద్యం అక్రమ రవాణా వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే,ప్రజలు పోలీసులతో సహకరించి నేరాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలని కోరారు.సమస్యలపై ఎప్పుడైనా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో మినీ డీమార్ట్ :






**క్రైంకౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు గ్రామంలో శ్రీ రాజేశ్వరి సూపర్ మార్కెట్ ( మినీ డీమార్ట్) మంగళవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ప్రొప్రైటర్ పి. దయాకర్ మాట్లాడుతూ అన్ని రకాల నిత్యవసర సరుకులు అందుబాటులో ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు . ఈ సద అవకాశాన్ని గ్రామ ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని దయాకర్ తెలిపారు .

## సలీం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పొడపాడు గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చేతుల మీదగా చలివేంద్రం ప్రారంభం . పొడపాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని యువగలం టీం సభ్యులు తెదేపా మైనార్టీ యువ నాయకులు పొడపాడు గ్రామానికి చెందిన ఎస్కే సలీం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడు ప్రజా శ్రేయస్సు , ప్రజల అభివృద్ధే ముఖ్యమన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన సలీంను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు అర్తిమల్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, క్లస్టర్ ఇంచార్జ్ అజిముల్లా మండలంలోని ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపం నర్సులు డాక్టర్ రవికుమార్

**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** సేవకు ప్రతిరూపం నర్సులని కోసూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ మంగళవారం అన్నారు. రోగి గుండెల్లో ధైర్యాన్ని నింపి బ్రతుకుపై ఆశలు చిగురింప చేసే ఆశా కిరణాలు నర్సులు అని, అలుపెరగని సేవకు నిలువెత్తు సాక్ష్యం, సేవకు ప్రతిరూపం నర్సులు అని ఆయన చెప్పారు. మే 12, మంగళవారం అంతర్జాతీయ నర్సులు దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నర్సుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ రాజ్యలక్ష్మి నీ వైద్య అధికారులు బొకే తో , జ్ఞాపికతో సత్కరించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి వైద్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్సులు దినోత్సవాన్ని నిర్వహిస్తారని హాస్పటల్లోని ఇతర డాక్టర్లు పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో రోగులకు చికిత అందించే ప్రక్రియలో వైద్యులతో పాటు నర్సులు కూడా సమాన బాధ్యతలు నిర్వర్తిస్తుంటారని డాక్టర్లు అన్నారు. ఈ దినోత్సవాన్ని ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తారని తెలిపారు. యుద్ధ సమయంలో గాయపడిన సైనికులకు ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ రంగానికి కొత్త గుర్తింపును తెచ్చాయని వారు పేర్కొన్నారు. రాత్రి వేళల్లో చేతిలో దీపం పట్టుకొని రోగులను పరామర్శించిన ఆమెను "లేడీ విత్ ది ల్యాంప్" అని పిలిచేవారు అని అన్నారు. మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న నర్సులను కోట్లాదిమంది ప్రాణాలను కాపాడుతున్న నర్సులను ప్రతి ఒక్కరు గౌరవించాలని డాక్టర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య



విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో నర్సులు అందించిన సేవలను ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదు అని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడంలో కూడా నర్సులు పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు రాత్రిపూట విధులు, అత్యవసర పరిస్థితులు, నిరంతర ఒత్తిడి మధ్య కూడా రోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నర్సులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాజ్యలక్ష్మి ఫార్మసిస్ట్ ఫాతిమా డిపిఎంఓ మహేశ్వర రావు, హెల్త్ సూపర్వైజర్ శివుడు తదితరులు పాల్గొన్నారు

## సూర్యలంక తీరాన "బే అఫ్ బాపట్ల బ్రాండ్" లోగో ప్రారంభం






**ది 12 మే 2026 . (బాపట్ల క్రైమ్ బ్యూరో ప్రతినిధి రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల జిల్లా, బాపట్ల మండలం, సూర్యలంక బీచ్ నందు "బే అఫ్ బాపట్ల బ్రాండ్" లోగో ప్రారంభిస్తున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి గౌ : శ్రీ కందుల దుర్గేష్ , రెవిన్యూ శాఖ మంత్రి గౌ : శ్రీ అనగాని సత్య ప్రసాద్,గౌ : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఐ. ఏ.ఎస్., బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే గౌ : శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, తదితరులు.

## నవదంపతులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,!!





**పామిడి, మే 12 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం పామిడి పట్టణంలో పర్యటించారు. ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మిత్ర, పామిడి వీరా కుమార్తె లిఖితల వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పామిడి వీరా నివాస సమీపంలో ఏర్పాటు చేసిన ఈ రిసెప్షన్ వేడుకకు చేరుకున్న జగన్ మోహన్ రెడ్డికి పార్టీ శ్రేణులు, స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన వేదికపైకి వెళ్లి నవదంపతులు లిఖిత – చైతన్య మిత్రలను కలిసి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరులు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. జగన్ రాకతో పామిడి పట్టణంలో కోలాహలం నెలకొంది..

## మాజీసైనికుల సమస్యలకు పరిష్కారం బాపట్ల సెంట్రల్ హబ్ రాష్ట్ర మాజీసైనికుల సంఘం లీగ్ అధ్యక్షులు రెడ్డి వర ప్రసాద్



**ది 12 మే 2026 . (బాపట్ల క్రైమ్ బ్యూరో ప్రతినిధి రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల జిల్లా బాపట్ల మండలం 32 వ వార్డు నరాలశెట్టివారి పాలెం నందు గల రాష్ట్ర త్రి దళ మాజీసైనికుల సంక్షేమ ముఖ్యాలయ లీగ్ వారి సెంట్రల్ హబ్ ద్వారా ఝటిలమైన సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని గతం లో లాగానే ఈ రోజు కూడా రుజువుచేయబడింది. తన ఒక్కగానొక్క కుమారుడు 1996 వ సం లో వాయుదళం లో చేరి 18 సం లు దేశ సేవ చేసి అనారోగ్యంతో ఉద్యోగం లో ఉన్నప్పుడు మరణించగా కుటుంబ కలహాల కారణంగా తనకు అందవలసిన హక్కులు మరియు సంక్షేమ పథకాలు అందలేదని తన అనారోగ్య పరిస్థితులలో పట్టించుకొనేవారు లేరని బంధువులే తనను ఒంటరిదానిని చేసి మనశ్శాంతి లేకుండా ఇబ్బంది పెడుతున్నారని కొల్లూరు మండలం దోనేపూడి నివాసి కృష్ణ కుమారి కళ్లనీళ్లు పెట్టుకొని తన గోడు రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి వర ప్రసాద్ కి వినిపించగా, వెంటనే స్పందించి ఢిల్లీ లో గల 8 విభాగాలవారితో సంప్రదించి వివరాలు సేకరించి వాటిని పొందుపరచి 5 గం లలో హెల్త్ కార్డు ను మంజూరు చేయించి నాకు అందించారని ఆనంద భాష్పాలతో ధన్యవాదములు తెలిపారు. చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం రాష్ట్రం లో అనేక మంది చేస్తారని కానీ కొన్ని సమస్యలు పరిష్కరించటంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుందని వాటిని పరిష్కరించుటలో పూర్తి అవగాహన మరియు విషయానికి సంబంధించిన పరిజ్ఞానం చాల అవసరమని వర ప్రసాద్ చెపుతూ వచ్చిన వారి సమస్యలను పరిష్కరించి సంతోషంగా వారి ని పంపటం లో మాకు ఆనందం కలుగుతుందని మాజీసైనికుల సేవయే మా సెంట్రల్ హబ్ యొక్క ప్రధాన లక్ష్యం అని అంటూ ఒకరి సమస్యను పరిష్కరించుటలో మాకు గర్వం గా భావిస్తామని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఒకటిన్నర సంవత్సరం నుండి తిరుగుతున్న నాకు ఈ రోజున పరిష్కారమైనదని సేవలందుకున్న కృష్ణకుమారి కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు మంత్రు నాయక్, ముఖ్య కార్యదర్శి మదన్ మోహన్, సంయుక్త కార్యదర్శి ఇషయ్య, కోశాధికారి ఆర్ ఆర్ వి రెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.

## తాడిపత్రిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి: 11 మంది అరెస్ట్,







**తాడిపత్రి, రూరల్ మే 12 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** తాడిపత్రి మండలంలోని సజ్జలదిన్నె గ్రామ శివారులో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. రహస్యంగా పేకాట స్థావరం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 11 మంది పేకాటరాయుళ్లను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ. 44,820 నగదుతో పాటు, 7 మొబైల్ ఫోన్లు మరియు 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మండల పరిధిలో ఇలాంటి జూద క్రీడలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## డి మార్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోటి జంగాల



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** **పెదకూరపాడు మండలం 75** తాళ్లూరు గ్రామంలో డి మార్ట్ ప్రారంభోత్సవానికి పెదకూరపాడు మండల సీనియర్ తెదేపా ఎస్సీ నాయకులు గోగులపాటి కోటేశ్వరరావు, 75 తాళ్లూరు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జంగాల ప్రసాదు హాజరయ్యారు . ఈ సందర్భంగా డి మార్ట్ లో సరుకులు కొన్నారు వారు మాట్లాడుతూ వ్యాపారం మంచిగా అభివృద్ధి లోకి రావాలని పరిసర గ్రామ ప్రాంతాల్లో ప్రజలకు ఇలాంటి నిత్యవసర సరుకులు అందుబాటులో ఉండటం మంచి పరిమాణం అన్నారు.





## రోడ్డు ప్రమాదంలో కర్ర నాగార్జునబాబు మృతి.

**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కర్ర నాగార్జునబాబు (23) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సాగర్ రోడ్‌పై వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి ముందుగా డివైడర్‌ను ఢీకొట్టింది.అనంతరం రోడ్డుమధ్యలో ఉన్న విద్యుత్ స్థంభాన్ని బలంగా ఢీకొనడంతో నాగార్జునబాబు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితులకు ఫోన్ లను అందజేసిన సిఐ వెంకటరావు..



**క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ళ:** పల్నాడు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పోలీస్ వారి ఆర్థర్యంలో 2023 ు 2024, ు 2025, 2026 సంవత్సరశీ లో పోగొట్టుకొనియున్న బాదితుల సెల్ ఫోన్ లను కనుగొని బాధితులకు మొత్తం 10 సెల్ ఫోన్ లను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బాధితులు పల్నాడు జిల్లా ఎస్పి కి మరియు పట్టణ సి ఐ ఎస్ వెంకట్రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్రమంలో బాధితులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్ నందు స్వదేశ్ దర్శిని 2.0 ద్వారా ప్రహరీ గోడ శంఖుస్థాపన

**ది 12 మే 2026. (బాపట్ల క్రైమ్ బ్యూరో ప్రతినిధి రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల జిల్లా, బాపట్ల మండలం సూర్యలంక బీచ్ నందు స్వదేశ్ దర్శిని 2.0 జరుగుతున్న అభివృద్ధి పనుల లో బాగంగా పంచాయతీ రాజ్ ద్వారా నిర్మాణం చేప్పట్టే ప్రహరీ గోడ నిర్మాణ పనులకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్., బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ లు శంఖుస్థాపన లో పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఆర్డీఓ పి. గ్లోరియా, జిల్లా టూరిజం అధికారి అనందపాల్, డీ ఎఫ్ ఓ. రవి శంకర్, డీ పి ఓ. యల్. ప్రభాకర్ రావు, పర్యాటక శాఖ, డీ ఈ,జిల్లా భూ రికార్డ్స్ అధికారి సాంబశివరావు, జలవనరుల శాఖ ఎస్ ఈ. గోపి నాథ్, డీ యం ు హెచ్ ఓ. డాక్టర్ ఎస్. విజయమ్మ, పర్యాటక శాఖ మేనేజర్ రమేష్, పంచాయతీ రాజ్, రాజన్ బాబు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఎస్ ఈ అనంత రాజు, మున్సిపల్ కమిషనర్ జిల్లా. జి. రఘునా ద్ రెడ్డి, తహసీల్దార్ షేక్ సలీమా, యం పి డీ ఓ. బాబురావ్, తదితరులు పాల్గొన్నారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

ప్రకాశం సంపుటి : 02 సంచిక : 163 బుధవారం 13- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## శ్రీశైలం ఘాట్‌లో అదుపు తప్పిన బస్సులు..తప్పిన పెను ప్రమాదం లోయలోకి దూసుకెళ్లి బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు రెయిలింగ్‌ను ఢీకొట్టి నిలిచిన మరో బస్సు



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....** మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచిదోర్నాల వైపు వస్తోంది. ఘాట్‌రోడ్డులో ఎదురొచ్చిన వాహనాలకు సైడిచ్చే క్రమంలో రోడ్డు మార్జిన్ దిగిం ది.అప్పటికే అక్కడ వర్షపు జల్లులు పడుతుండటంతోపాటు వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇనుప రిటైనింగ్ వాల్‌ను దాటి లోయలోకి దూసుకెళ్లింది.అందులో ఉన్న 30మంది భయాందోళనతో కేకలు వేశారు.అయితే,ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వాటిని ఢీకొట్టి బస్సు నిలిచిపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.అదే సమయంలో ఆ బస్సు వెనుకవస్తున్న ఇంద్ర బస్సు కూడా వేగం అదుపు కాక రోడ్డు పక్కన ఉన్న రక్షణ ఇనుప కమ్మీలను ఢీకొట్టి నిలిచిపోయింది.అందులో ఉన్న 12 మంది భయాందోళనకు గురయ్యారు....

## హనుమత్ జయంతి ఎమ్మెల్యే ఇంటూరి పూజలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**హనుమాన్ జయంతినిపురస్కరించుకుని, పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం సమీపంలో కొలువైనశ్రీరామభక్త దక్షిణముఖ వీరాంజనేయ స్వామిని లిశ్రీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారందర్శించుకున్నారు. ప్రత్యేక పూజలను చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, హనుమత్ జయంతి ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, అత్తంటి శ్రీహరినాయుడు, జనసేన పార్టీ నాయకుడు మరియు నిర్వాహకులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెడు స్నేహాలు వద్దు! సూపర్వైజర్ లతా సలోమి




**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**కిశోరి వికాసం భాగంగా నాలుగో రోజు మంగళవారం జరిగింది. హెల్తి ఫుడ్ గురించి సూపర్వైజర్ లతా సలోమి వివరించారు.0-6సంవత్సరాల శారీరిక ఆరోగ్య,7-18 సంవత్సరాల శారీరిక మానసిక ఆరోగ్య 19-21 సంవత్సరాల ఆరోగ్యం అబ్బాయిలు సమతుల్య ఆహార , బ్యాడ్ టచ్ గుడ్ టచ్ మత్తు పదార్థాలను గురించి తెలియజేశారు. డ్రగ్స్ కు చాలా దూరంగా ఉండాలని చెడు స్నేహాలనుచేయకూడదని చెప్పారు.ఈ కార్యక్రమంలో చిన్న కంభం కార్యకర్తలుకళ్యాణి ,సత్యవతి, మాధవి స్వర్ణలత మహిళా పోలీస్ సరితా, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఇంటూరి ను కలిసిన జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ

**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,** ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావును టిడిపి కార్యాలయంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అధ్యక్షులు, సూర్యశ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీ కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోకమ్మవారి సేవా సంఘం సభ్యులు అలా హనుమంతరావు, రాఘవరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మోటుపల్లి వెంకటేశ్వర్లు, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరు రాంబాబు తదితరులు ఉన్నారు.

## భక్తులకు మజ్జిగ అందజేత



**లింగసముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** మండల కేంద్రమైన లింగ సముద్రంలోకోటయ్య స్వామి సమాధి సెంటర్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారంజరిగాయి.భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి. గురునాథం, జి బాలనారాయణ, మాచేపల్లి మాలాద్రి, చిన్న అంజయ్య, అంజిబాబు, ఆదిశేషు, యు. శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా ఇన్చార్జి షఫీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ సీఐ, ఎస్సైలను, కలిసి బోకె అందజేసిన క్రైమ్ కౌంటర్ పత్రిక ఇంచార్జి

### ఉమ్మడి ప్రకాశం జిల్లా క్రైమ్ కౌంటర్ పత్రిక ఇంచార్జ్ షఫీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా పట్టణ సీఐ, ఎస్ఐ లనుకలిసిన క్రైమ్ కౌంటర్ ఇంచార్జి షేక్ షఫీ ఆదోనికి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధునీకాంధ్ర రిపోర్టర్ వినయ్ బాబు, కరీముల్లా, బొందలపాడు నాయకుడు మరంరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తున్న షేక్ షఫీ ఆదోనిని అభినందిస్తూ, ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు....

## అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవ వేడుకలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,**అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం సందర్భంగా ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఘనంగా నర్సింగ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ, రోగుల సేవలో నర్సుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. వైద్య సేవలలో నర్సులు అంకితభావంతో పనిచేస్తూ రోగులకు ధైర్యం, నమ్మకం కల్పిస్తారని తెలిపారు. నర్సులు వైద్య రంగానికి వెన్నెముకలాంటివారని నర్సింగ్ వృత్తి అనేది మానవ సేవకు ప్రతీక అని తెలిపారు. నర్సింగ్ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు,రోగుల సంరక్షణలో నర్సులు చూపుతున్న కృషి ప్రశంసనీయం తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ వెంకటరెడ్డి, డాక్టర్లు హరిచంద్ర, యామిని , నర్సింగ్ సూపరింటెండెంట్ వెంకట నరసింహ,హెడ్ నర్సులు పెరిసి,విజయమ్మతో పాటు నర్సింగ్ సిబ్బంది సుజాత, అరుణ, సరస్వతి ఈశ్వరమ్మ తదితర నర్సులు తో పాటు ఆసుపత్రి ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు. సమావేశం అనంతరం నర్సింగ్ సిబ్బందికి శుభాకాంక్షలను తెలియజేసి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు.

## ప్రతి నెల అద్దెల చెల్లింపు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,** శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి షాపులఅద్దె రూపంలో మూడు లక్షల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తున్నామని శ్రీ అంకమ్మ తల్లి షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సంఘం తెలిపారు. అమ్మవారి ఆలయంలో షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశం వారు మాట్లాడుతూ గతంలో తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసి వారి వద్ద నుంచి అద్దెలు వసూలు చేసుకుని ఆ డబ్బును అమ్మవారికి చెందకుండా వాటిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు స్వాహా చేశారని పేర్కొన్నారు .నేడు అలా కాకుండా దేవాదాయ శాఖ, మున్సిపాలిటీ అనుమతులతో వేలంపాటలో పాడుకుని దేవాదాయ శాఖ షరతులతో 11 సంవత్సరాలు షాపులు నిర్వహించుకునే విధంగా, సుమారు పది లక్షల సొంత నిధులతో షాపులు నిర్మించుకుని,ఒక్కొక్క షాపు యజమానికి వడ్డీలైతేనేమి, షాపు రెంటల్ అయితేనేమి మొత్తం కలిపి 30 వేల వరకు భారం పడుతుందని, వ్యాపారం ఉన్నా, లేకున్నా అమ్మవారికి ప్రతినెలా తూచా అద్దెలను చెల్లిస్తూ అమ్మవారికి ఆదాయంసమకూరుస్తున్నామని వారు తెలిపారు. ఇలా అమ్మవారికి ఆదాయం రావడం కొంతమందికి ఇష్టం లేకపోవడంతో భక్తుల ముసుగులో కోర్టుకు వెళ్లి షాపులను కూల్చివేసి, అమ్మవారికి ఆదాయం కాకుండా చెయ్యాలనే కుట్ర చేస్తున్నారని అన్నారు. మా షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సంఘం ఆధ్వర్యంలో ఎంతవరకైనా తాము పోరాటానికి సిద్ధమని అన్నారు. అమ్మవారికి ఆదాయం రాకుండా చేసి ఆలయం మీద పెత్తనం చేయాలనుకునే వారి ఆటలు సాగవు అని షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సంఘం అన్నారు. ఆలయంలో ఉత్సవాలు జరిగినప్పుడు దేవాదాయ శాఖ వారు పోలీసు వారు చూసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు పాల్గొన్నారు.

## చోడవరం- గవరవరం రోడ్డు పనుల్లో బయటపడుతున్న లోపాలు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 12:**చోడవరం- గవరవరం రహదారి మీదుగా చోడవరం, కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల్లో పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. చాలా ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోకపోవడంతో అడుగడుగునా గోతులు ఏర్పడి రాకపోకలకు

2 లో

## అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

### పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్.....ప్రకాశం జిల్లా.... ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్. ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక పోలీసు బృందాలు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ భీమ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై చెంచయ్య మరియు సిబ్బంది కలసి సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమరాజు పల్లి గ్రామ సమీపంలో కోత ముక్క పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.65,500/- నగదు మరియు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు...




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, లక్ష్మీ తిరుమల ఫంక్షన్ హాల్ లో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో కందుకూరు ప్రాంత కమ్మ కుటుంబ సభ్యుల రౌండ్ టేబుల్ సమావేశంమంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ కమ్మ కుటుంబ సభ్యులు ఐక్యతగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమ సంఘం విద్య, వైద్యం, స్వయం ఉపాధి ,క్రీడలు వంటి విషయాలలో సహాయం అందిస్తున్నామని, గత విద్యా సంవత్సరంలో తమ సంఘం ద్వారా దాదాపు రూ50 లక్షలు ఫీజులు చెల్లించమని, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 40 లాప్టాప్లు అందజేశామని తెలిపారు. ఈ 2026-27 విద్యా సంవత్సరానికి పేద కమ్మ విద్యార్థులకు ఫీజుల నిమిత్తం అప్లికేషన్స్ మే 15 నుండి జూన్ 15 వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో వినూత్నంగా 1కేడోనార్ క్లబ్ ఏర్పాటు చేశామని , ఈ క్లబ్ లో ఇప్పటికే 500 సభ్యులు ఉన్నారు, ఈ సంవత్సరంలో 1000మంది చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నామని చెప్పారు. కందుకూరు ప్రాంతంలో ఆర్థికంగా ఇబ్బందులు పడే కమ్మ పేద విద్యార్థులకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అండగా ఉంటుందని మండవ మురళీకృష్ణ అన్నారు. ఎం ఎల్ ఏ ఇంటూరు నాగేశ్వరరావును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి సత్కరించి జూన్ 28 న ఒంగోలు ఎస్ జి వి ఎస్ ఫంక్షన్ లో జరిగే సమావేశానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, 1 కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మందాడి రాఘవరావు, మండవ సుబ్బారావు, గోగినేని శ్రీనివాసరావు, బొడ్డపాటి వెంకట్, చౌదరి, నంబూరి శ్రీరాములు, చెన్నారెడ్డి సుబ్బారావు, పోకూరి రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం- గవరవరం రోడ్డు పనుల్లో బయటపడుతున్న లోపాలు

ప్రజలు ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ రోడ్డు అభివృద్ధికి రూ.2.5 కోట్లు మంజూరు చేసింది. టెండర్ ద్వారా పని దక్కించుకున్న కాంట్రాక్టర్.. సుమారు నెల రోజుల క్రితం పూర్తిచేశారు. ప్రయాణం సాఫీగా సాగిపోతుందని ఆయా గ్రామాల ప్రజలు సంతోషించారు. కానీ వారి ఆనందం ఎంతో కాలం నిలిచేలా లేదు. పలుచోట్ల రహదారి పనుల్లో లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మారుతీనగర్- గవరవరం మధ్యలో తారురోడ్డు అంచులు జారిపోవడంతోపాటు, రోడ్డుపై చిన్న పాటి గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షాలు పడితే ఈ గోతుల్లో నీరు చేరి, వాహనాల రాకపోకల సమయంలో టైర్ల ఒత్తిడితో పెద్ద గోతులుగా మారి, రహదారి ఛిద్రం అవుతుంది. దీంతో సమస్య మళ్లీ మొదటికొస్తుంది. రోడ్డు నిర్మాణ సమయంలో ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ కొరవడడం, లేదంటే కాంట్రాక్టర్‌తో కుమ్మక్కు కావడంతో నెల రోజుల్లోనే నాణ్యతాలోపాలు బయటపడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒక పర్యాయం ఈ రహదారిని పరిశీలించి, నాణ్యతాలోపాలతో పనులు చేసిన/ చేయించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## హనుమాన్ ఆలయాలలో ఎమ్మెల్యే ఇంటూరి పూజలు

వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని హనుమాన్ ఆలయాలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రత్యేక పూజలను చేశారు. పోలినేనివారిపాలెం, వలేటివారిపాలెం గ్రామాల వద్ద జయంతి వేడుకలకు ఆయనహాజరయ్యారు. నాయకులతో కలిసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, కామినేని అశోక్, కాకుమాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,నియోజకవర్గం లోని ఐదు మండలాల ఇన్పుట్ డీలర్స్ కు ఇంచార్జీ సహాయ వ్యవసాయ సంచాలకులు కే.వి. శేషారెడ్డి అధ్యక్షతన 2026 ఖరీఫ్ కి సన్నద్ధం అగుట విత్తన, ఎరువుల పురుగుమందుల చట్టాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి, ఒంగోలు ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ డీలర్లు అందరూ ఎరువులను ఎమ్మార్పీ ధరలకు కచ్చితంగా విక్రయించాలని పేర్కొన్నారు, ఎక్కడ ఎరువుల షార్టేజ్ లేకుండా ఖరీఫ్ కి ప్లాన్ చేసుకోవాలని, ఎక్కడైనా ఎరువులు పక్క దారి పడితే ఎరువుల చట్టాల ప్రకారం వారి మీద క్రమశిక్షణ చర్యలను చేపడతామని హెచ్చరించారు. అంతేకాకుండా వారి లైసెన్సులను రద్దు చేస్తామని తెలిపారు. డీలర్లు ఎప్పటికప్పుడు వచ్చిన ఎరువులు వివరాలను స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని చెప్పారు. స్టాక్ రిజిస్టర్ లో నమోదైన నిల్వలు వాస్తవ నిల్వలు సరి సమానంగా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా ఓ ఫారములు ఎప్పటికప్పుడు వారి యొక్క లైసెన్స్ లో అమెండ్మెంట్ చేయించుకోవాలని తెలిపారు.

రైతులు విత్తనాలను

కొనుగోలు చేసినప్పుడు విత్తన ప్యాకెట్ లేదా సంచి విత్తన రసీదు మరియు కొన్ని విత్తనాలు పంట పూర్తయ్యే వరకు సపరేట్గా ఉంచుకోవాలని తెలిపారు. అంతేకాకుండా డీలర్లు కచ్చితంగా విత్తనాలు మొలకగట్టి మొలక శాతం కరెక్ట్ గా ఉన్న తర్వాత మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు.

రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలని విచక్షణారహితంగా ఎరువులనుఉపయోగించవద్దని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం సాంకేతిక వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ డీలర్లు అందరూ రైతులకు అమ్మకాలు జరిపిన రసీదులును ఇవ్వాలని, ఎరువుల ధర పట్టిక ఎప్పటికప్పుడు మార్పులు చేపట్టాలని, విత్తన, ఎరువుల మరియు పురుగుమందుల లైసెన్సులు బయట కనిపించేటట్లు ఉంచుకోవాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్స్ అప్డేట్ చేసుకోవాలని, ఏపీఏ ఎంఎస్ యాప్ వల్ల కలిగే ప్రయోజనాలు ముఖ్యంగా రైతులకు పంటల వారీగా మరియు సీజన్ వారీగా ఎరువులు సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు.

జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ ఎం. రత్న మంజుల మాట్లాడుతూ విచక్షణ రహితంగా యూరియా డిఏపి వంటి ఎరువులను అధిక మోతాదులో వాడటం వలన భూమి సమతుల్యత దెబ్బతిని, చౌడు భూములుగా మారే అవకాశం కలదని, కావున రైతులు రసాయనిక ఎరువులతో పాటు పచ్చిరొట్ట జీవన ఎరువులను ఉపయోగించుకున్నట్లయితే భూమిలో కర్బన శాతం పెరిగి తద్వారా భూమి సారవంతమవుతుందని తెలియజేశారు.ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో విచక్షణారహిత రసాయనిక మందులపై అవగాహన కల్పించాలని బ్యాలెన్స్ ఫర్టిలైజర్స్ ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు షేక్ అబ్దుల్ రహీం, బి రవికుమార్, డి. విజయ్ కుమార్, ఆదినారాయణ టెక్నికల్ ఏవో జీ. మధు, భూసార పరీక్ష కేంద్రం ఏవోలు సిహెచ్ వి ఎల్ దుర్గ, వి. గీతా ప్రకాష్ వ్యవసాయ అధికారి వారి కార్యాలయం సూపర్నెంట్ ఎం శ్రీనివాసులు, ఏ ఈ ఓ లు ఐదు మండలాల ఇన్పుట్ డీలర్స్ పాల్గొన్నారు.


## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఎంతో వైభవంగా జరిగింది. శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయం పక్కన ఉన్న బజరంగీ సర్కిల్ వద్ద నుంచి కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండా సంఘ చాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జున్ రావు, బజరంగీ సర్కిల్ నిర్వాహకులు కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగింది. వందలాది మంది హిందూ బంధువులతో పోస్ట్ ఆఫీస్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్, పొట్టి శ్రీరాములు బజారు మీదుగా, గుర్రం వారి పాలెం ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా చాకలిపాలెం హనుమాన్ విగ్రహం వరకు ఈ శోభాయాత్ర సాగింది. మధ్యలో మహనీయుల విగ్రహాలకు ఈ కార్యక్రమంలో కందుకూరు బిజెపి కన్వీనర్ గట్టమనేని హరిబాబు, బిజెపి నాయకులు, హిందూ బంధువులు,యువత ఉత్సాహంగా నాట్యాలు చేస్తూ పాల్గొన్నారు.

## చిన్నారులకు గజ్జ పూజ కార్యక్రమం





ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్య లయంలో కూచిపూడి నేర్చుకుంటున్న. చిన్నారులకు గజ్జ పూజ మంగళవారం నిర్వహించారు.నాట్య గురువు. కె. లక్ష్మి ఆధ్వర్యంలోఈదర శ్రావణలక్ష్మి, రియాన్షి ఉప్పుటూరి,రుతిక శ్రీ పాతూరి,కల్లూరు వేద సంహిత శశి రెడ్డి చిన్నారులకుగజ్జ పూజ శాస్త్రోక్తం గా జరిగింది. కూచిపూడి నేర్చుకుంటున్న చిన్నారులకు గజ్జ పూజ ఎంతో పవిత్రమైనదని నాట్య గురువు. కె. లక్ష్మి. తెలిపారు. కూచిపూడి నేర్చుకోవాలని కునే వారు. 7780698718.. నెంబర్ను సంప్రదించాలని కోరారు.సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కూచిపూడి లాంటికళలను ప్రోత్సహించాలని అన్నారు తల్లిదండ్రులు సహకారం ఉంటే తమ పిల్లలను కూచిపూడి రంగంలో తీర్చిదిద్దవచ్చు అని చెప్పారు.మంత్రోచ్ఛారణల మధ్య చిన్నారులు శ్రీ నటరాజ్. స్వామి కీ పూజ నిర్వహించారు. అనంతరం గజ్జ కట్టి నాట్య ప్రదర్శన చేశారు .ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఒక్కో పాఠశాలకు రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షలతో కొనుగోలు

క్రైం కౌంటర్ న్యూస్,మే 12:నాడు-నేడు పథకంలో భాగంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు మూలకుచేరాయి. విద్యార్థుల సంఖ్య మేరకు ఒక్కో పాఠశాలకు రూ.3 లక్షల నుంచి రూ.6లక్షలు వెచ్చించి ఆర్వో ప్లాంట్లు కొనుగోలుచేశారు. ప్లాంట్లు ఏర్పాటు తరువాత రీఫిల్స్, మెంబరెన్స్ (పరికరాలు) మార్చాలి. తగిన నిధులు లేక ఇవి మూలకుచేరాయి. వీటి నిర్వహణపై అవగాహన లేకపోవడం కూడా దీనికి కారణంగా భావిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నాడు-నేడు పథకం కింద కొత్తగా భవనాలు, ఫర్నిచర్, స్మార్ట్‌బోర్డులు, లేబొరేటరీలు, ఆర్వోప్లాంట్లు, పాఠశాలకు పెయింటింగ్‌కు

3 లో

# నీటి సమస్య తెలంగాణతో ఉండదు..



క్రైం కౌంటర్ న్యూస్,మే 12: రాష్ట్రాల మధ్య సాగునీటి వాటాల కోసం వివాదాలు సహజమేనని, వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలని సీఎం చంద్రబాబుకు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సూచించారు. కృష్ణా నదిపై తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఏపీ అడ్డుచెప్పకపోతే.. వివాదమే ఉండదన్నారు. ఇదే పరిష్కార మార్గంగా కనిపిస్తోందని చెప్పా రు. సోమవారం ఢిల్లీలో చంద్రబాబు.. పాటిల్‌తో సమావేశమయ్యారు. ఆయన వెంట జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహామూర్తి ఉ న్నారు. ఈ సమావేశంలో.. ఏపీ ప్రభుత్వం కోరినవన్నీ ఇస్తున్నామని పాటిల్ అన్నారు. పోలవరం ప్రాజెక్టు తొలిదశకు రూ.3000 కోట్లు కోరితే.. కేంద్రం రూ. 2,800 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. 'స్టాప్‌వర్క్ ఆర్డర్'కు 2027 డిసెంబరు దాకా సడలింపు ఇచ్చామని చెప్పారు. తొలిదశను 2027 జూన్ నాటికి పూర్తి చేస్తామని చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల్లోగా తొలిదశ నిరాణాన్ని పూర్తి చేస్తున్న నేపథ్యంలో.. దాని ని జాతికి అంకితం చేయడానికి ప్రధాని మోదీని కూడా ఆహ్వానించనున్నామని చెప్పారు. గోదావరి-కావేరి అనుసంధాన పథకాన్ని పోలవరం-నల్లమల సాగర్ నుంచే చేపట్టాలని కోరారు. పాటిల్ స్పందిస్తూ.. మొదట ఇచ్ఛంపల్లి నుంచి అనుసంధానం చేయాలని భావించామని.. కానీ తర్వాత సమ్మక్క-సారలమ్మ ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ మీదుగాను.. అటు పోలవరం-నల్లమలసాగర్ నుంచీ సమాంతరంగా గోదావరి-కావేరి ప్రాజెక్టును చేపట్టాలన్న ఆలోచన వచ్చిందని పాటిల్ వెల్లడించారు. ఇచ్ఛంపల్లి వద్ద గోదావరి జలాలు అందుబాటులో లేవని.. ఛత్తీస్‌గఢ్ కూడా తన వాటా 148 టీఎంసీలూ వాడుకుంటామని చెబుతోందని ఏపీ అధికారులు చెప్పగా.. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు జోక్యం చేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ కొత్త ప్రాజెక్టును నిర్మించేందుకు చాలా ఏళ్లు పడుతుందని.. ఆలోగా గోదావరి-కావేరి అనుసంధానం చేపట్టేందుకు వీలుందని చెప్పారు. పోలవరం-నల్లమల సాగర్ నుంచి కావేరి అనుసంధానానికి తెలంగాణ అంగీకరించడం లేదన్నారు. సమ్మక్క-సారలమ్మ ప్రాజెక్టు నుంచి నాగార్జున సాగర్ మీ దుగా దీనిని చేపడతామంటే.. పోలవరం-నల్లమల సాగర్ పథకానికి తెలంగాణ ఆమోదం తెలిపే అవకాశం ఉందని చెప్పారు. పాటిల్ కలుగజేసుకుని.. 90 టీఎంసీల సామర్థ్యం కలిగిన పాలమూరు-రంగారెడ్డికి ఏపీ అడ్డుచెబితే.. గోదావరి-కావేరి అనుసంధాన పథకం కూడా ఆగిపోతుందన్నారు. గోదావరి-కావేరి అనుసంధానానికి రూ.లక్షన్నర కోట్లు విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. విశా ల ప్రయోజనాల కోసం తాము ఎప్పుడూ కట్టుబడి ఉంటామని చంద్రబాబు అన్నారు.

పెద్దగెడ్డ పరిధిలో పైపులైన్ ద్వారా సాగునీరు!

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పెద్దగెడ్డ రిజర్వాయరు పరిధిలో పైపులైన్ ద్వారా సాగునీటిని అం దించే పథకాన్ని ప్రయోగాత్మకంగా పూర్తిచేయాలని చంద్రబాబుకు పాటిల్ సూచించారు. నేరడి బ్యారేజీకి ఉన్న అడ్డంకులు తొలగిస్తూ వంశధార ట్రైబ్యునల్ తీర్పుపై గెజిట్ జారీ చేశామన్నారు. ఈ గెజిట్ ప్రకారమే ముందుకు వెళ్తామని, ఏపీ అవసరాల కోసం 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మిస్తామని సీఎం చెప్పారు. సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచే విషయంలో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయవద్దని కోరారు.


పోలవరం సంపూర్ణ నిర్మాణానికి సహకరించండి

45.72 మీటర్ల ఎత్తున గరిష్ఠ స్థాయిలో 194.6 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పోలవరాన్ని సంపూర్ణంగా నిర్మించేందుకు సహకరించాలని పాటిల్‌ను సీఎం కోరారు. రెండో దశకు రూ.32 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం కుడి, ఎడమల ప్రధాన కాలువలను 8123 క్యూసెక్కుల నుంచి 17,500 క్యూసెక్కుల సామర్థ్యానికి కేంద్ర జలసంఘం ఆమోదంతో విస్తరించామని.. ఇందుకు అదనంగా అయిన ఖర్చును కేంద్రం రీయింబర్స్ చేయాలని అభ్యర్థించారు. గత నెల 2 నాటికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని, గ్యాప్-1, గ్యాప్-2, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకం ముందస్తు సాధ్యాసాధ్యాల నివేదిక(పీఎఫ్ఆర్)ను జలసంఘానికి ఇప్పటికే సమర్పించామని.. దానిని ఆమోదించాలని కోరారు. అలాగే ఈ ప్రాజెక్టు తొలిదశలో భాగంగా తలపెట్టిన పోలవరం-నల్లమలసాగర్ పథకం డీపీఆర్‌ను రూపొందించేందుకూ సమ్మతించాలని విజ్ఞప్తిచేశారు. సత్వర సాగునీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ) కింద రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 16 ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. 'హర్ ఖేత్ కో పానీ' పథకం కింద రాష్ట్రంలోని 297 నీటి వనరుల పునరుద్ధరణ, కాలువల పూడికతీత పనుల కోసం రూ.285 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పెద్ద మొత్తంలో వైసీపీ కాంట్రాక్టర్‌కు బిల్లులు

క్రైం కౌంటర్ న్యూస్,మే 12: గత ప్రభుత్వంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు పెద్ద ఎత్తున బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. అయితే చేయని పనులకు, పూర్తి కాని పనులకు కూడా బిల్లుల చెల్లింపులకు రంగం సిద్ధం చేయడమే విడ్డూరంగా ఉంది. తుంగభద్ర దిగువ కాలువ(టీబీపీ ఎల్లెల్సీ) ఆధునికీకరణ పనులకు సబంధించి రూ.211.46 కోట్ల బిల్లులు చెల్లింపులకు టీబీపీ బోర్డు కార్యదర్శి లెటర్ ఆఫ్ ఆథరైజేషన్(ఎల్‌వోఏ) ఇచ్చారు. పూర్తి చేసిన పనులతో పాటు చేయని పనులకు, వివిధ దశల్లో ఉన్న పనులకు కూడా ఎల్‌వోఏ ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. వైసీపీ హయాంలో తుంగభద్ర బోర్డులో చక్రం తిప్పి బళ్లారిలో స్థిరపడిన ఆ పార్టీ కాంట్రాక్టరుకు పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లిస్తున్నట్లు సమాచారం. బిల్లులు పొందుతున్న కాంట్రాక్టర్లలో వైసీపీ సానుభూతిపరులు, ఇతరులు ఉన్నారు. ఈ బాగోతంలో కూటమి ప్రభుత్వంలో కీలక హోదాలో ఉన్న సీమ జిల్లాలకు చెందిన ఓ కీలక నేత పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి.ఇదీ నేపథ్యం

రాయలసీమ కరువు పల్లెసీమల జీవనాడి తుంగభద్ర జలాశయం. టీబీపీ హైలెవల్ కెనాల్ (హెచ్ఎల్‌సీ), టీబీపీ లో-లెవల్ కెనాల్ (ఎల్లెల్సీ) ద్వారా కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో 4.35 లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉ ంది. తుంగభద్ర కాలువల నిర్మాణాలు 1955-57 నాటికే పూర్తి చేసి తుంగభద్ర డ్యామ్ నుంచి ఆయకట్టుకు సాగునీరు విడుదల చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో తుంగభద్ర దిగువ కాలువ (టీబీపీ ఎల్లెల్సీ) కింద ఖరీఫ్, రబీలో 1,51,413 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు.. ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు పట్టణాలతో పాటుగా 139 గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉంది. కృష్ణా ట్రైబ్యునల్-1 అవార్డు మేరకు 24 టీఎంసీల నికర జలాలు కేటాయించారు. కర్ణాటక రాష్ట్రం హెుస్పెట్ సమీపంలో గుండ్లకేరి 0/0 కి.మీ. నుంచి కర్నూలు జిల్లా ఆదోని మండలం ఆనవాలు దగ్గర 250.500 కిలో మీటర్ల వరకు ప్రధాన కాలువ తుంగభద్ర ప్రాజెక్టు (టీబీపీ) బోర్డు పర్యవేక్షలో ఉంది. 70 ఏళ్ల క్రితం నిర్మించిన ఎల్లెల్సీ కాలువ గట్లు బలహీనంగా మారాయి. వాటా జలాలు అందక ఏటేటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో 2022-23లో రూ.919 కోట్లతో ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే తొలి దశలో 2022-23, 2023-24లో రూ.519.80 కోట్లతో 11 ప్యాకేజీలుగా విభజించి సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు చేపట్టారు.



అప్పట్లో టెండర్ల నుంచి బిల్లుల చెల్లింపుల వరకు భారీ ఎత్తున అక్రమాలు జరిగాయి.

కూటమి ప్రభుత్వం వచ్చాక..

కర్నూలు జిల్లాలో టీబీపీ ఎల్లెల్సీ 205 కి.మీ. నుంచి 250 కి.మీ. వరకు రూ.300 కోట్లు, అనంతపురం జిల్లాలో టీబీపీ హెచ్చెల్సీ పరిధిలో రూ.100 కోట్లు కలిపి రూ.400 కోట్లతో చేపట్టే ఫేజ్-2 ఆర్‌సీసీ లైనింగ్ పనులకు 2023 జనవరిలో 13 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలిచారు. బిల్లులు రావనే భయంతో నాడు కాంట్రాక్టర్లు పనులు చేపట్టలేదు. ఈ పనులు రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలవాలని బళ్లారికి చెందిన ఓ కాంట్రాక్టరు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయితే కాంట్రాక్టర్ల ఒత్తిడి మేరకు టీబీపీ బోర్డు ఉన్నతాధికారులు ఈ పనులు రద్దు చేయలేదు. దీనివెనుక బళ్లారిలో స్థిరపడిన ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ సానుభూతిపరుడైన ముఖ్య కాంట్రాక్టరు కీలక పాత్ర పోషించారనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం రావడంతో బిల్లులకు ఢోకా లేదనే ధీమాతో 2025 మే, జూన్ నెలల్లో సీసీ లైనింగ్ పనులు చేపట్టారు. వీటితో పాటుగా 2022-23, 23-24, 24-25లో చేసిన పనులకు కూడా బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

చేయని పనులకు ఎల్‌వోఏ

టీబీపీ ఎల్లెల్సీ పనులకు సంబంధించి రూ.211.46 కోట్లను 2026-27 ప్రణాళిక బడ్జెట్ కింద కర్ణాటక ట్రెజరీ-2 పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి బిల్లులు చెల్లింపులకు టీబీపీ ఎల్లెల్సీ బళ్లారి ఈఈకి అనుమతిస్తూ ఈ నెల 2న బోర్డు కార్యదర్శి ఓఆర్‌కే రెడ్డి లెటర్ ఆఫ్ ఆథరైజేషన్ (ఎల్‌వోఏ) జారీ చేశారు. క్షేత్ర స్థాయిలో చేసిన పనులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంబుక్ రికార్డు చేయాలి. క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు, సూపర్ చెక్ చేశాక ఎస్ఈలు బిల్లుల కోసం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) పంపాల్సి ఉంటుంది. ఎల్‌వోసీలో పేర్కొన్న పనులు జరిగాయో లేదో నిర్ధారించుకున్నాకే ఎల్‌వోఏ జారీ చేయాలి. అయితే బోర్డు సెక్రటరీ జారీ చేసిన ఎల్‌వోఏలో 106 పనులకు రూ.211.46 కోట్లు చెల్లింపులకు అనుమతులు ఇచ్చారు. అందులో 84 నుంచి 106 వరకు.. 23 పనులకు సంబంధించి బిల్స్ అండర్ ప్రాసెస్ (బిల్లుల తయారీ ప్రక్రియ)లో ఉన్నాయని చూపారు. ఇందులో చేయని పలు పనులకు కూడా ఎల్‌వోసీ, ఎల్‌వోఏ ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ నిధుల స్వాహాకే ఎల్‌వోఏ జారీ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాదు.. బడా కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల్లో పెద్దపీట వేసి చిన్నచిన్న కాంట్రాక్టర్లను వేధిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. బిల్లుల చెల్లింపులు, ఎల్‌వోఏ జారీ వెనుక రాయలసీమకు చెందిన ముఖ్య నాయకుడి పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని టీబీపీ బోర్డు ఎస్ఈ నారాయణ నాయక్ దృష్టికి 'ఆంధ్రజ్యోతి' తీసుకువెళ్లగా, ప్రభుత్వ నిబంధనల మేరకే ఎల్‌వోఏ జారీ చేశామని, చేయని పనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లులు చెల్లించబోమని పేర్కొన్నారు.

ఆనవాళ్లే లేకున్నా..

హోళగుంద మండలంలో టీబీపీ ఎల్లెల్సీ 196 కి.మీ. వద్ద హౌరా స్టీల్ వంతెన నిర్మించిన ఆనవాళ్లు లేవు. దీనితో పాటు 198.500, 201.050 కి.మీ. వద్ద మూడు హౌరా స్టీల్ బ్రిడ్జిలకు రూ.12.87 లక్షలు బిల్లుల చెల్లింపునకు ఎల్‌వోఏ ఇచ్చారు. ఎక్కడా నిర్మాణాలు జరగలేదు.

పనులు చేయకుండానే..

తుంగభద్ర బోర్డు పర్యవేక్షణలోని కర్నూలు జిల్లా హోళగుంద మండలంలో టీబీపీ ఆర్‌బీఎల్లెల్సీ 170/200 కి.మీ. వద్ద ఉన్న అండర్ టన్నెల్(యూటీ) ఇది. దీనితో పాటు 173/850 కి.మీ. వద్ద ఉన్న యూటీలకు షాట్ క్రీటింగ్, గ్రౌటింగ్ పనులకు రూ.35.10 లక్షల బిల్లుల చెల్లింపునకు ఎల్‌వోఏ జారీ చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. యూటీ గోడ రాళ్ల మధ్య సిమెంట్ పూత పూశారే కానీ అడుగు భాగంలో లీకేజీలు రాకుండా యూటీలకు షాట్ క్రీటింగ్, గ్రౌటింగ్ పనులు చేయలేదు.

పునాది కూడా తీయలేదు..

హోళగుందలోని టీబీపీ ఆర్‌బీఎల్లెల్సీ కాలనీలో ఎంఎం టైప్ క్వార్టర్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలం ఇది. ఇక్కడ పునాది కూడా తీయలేదు. అయితే.. బోర్డు సెక్రటరీ జారీ చేసిన ఎల్‌వోఏ పనుల జాబితాలో వరుస సంఖ్య 105 కింద వీఎల్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు రూ.28.08 లక్షలు ఇవ్వాలని చూపారు. ఇది ఎలా సాధ్యం..?

# ఒక్కో పాఠశాలకు రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షలతో కొనుగోలు

నిధులు విడుదల చేశారు. జిల్లాలో 568 ప్రభుత్వ ప్రాథమిక, యూపీ, ఉన్నత పాఠశాలలను రెండు దశల్లో నిధులిచ్చారు. చాలావరకు ఐటెమ్స్ సెంట్రల్ పర్చేజింగ్ కమిటీ ద్వారా (రాజధాని స్థాయిలో) కొనుగోలుచేశారు. పాలకులు, ఉ న్నతాధికారులు కుమ్మక్కై కమిషన్లకు కక్కుర్తిపడ్డారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించడానికి ఆర్వో ప్లాంట్లు కొనుగోలుచేసి పాఠశాలల్లో ఏర్పాటుచేశారు. కొన్ని ప్లాంట్లు నాసిరకంగా ఉన్నాయని అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. ఇవి పనిచేయాలంటే పాఠశాలల్లో నీటి ట్యాంకు, దాని నుంచి అన్నిచోట్లకు పైపుల ద్వారా సరఫరా సదుపాయం ఉండాలి. విద్యుత్‌తోపాటు ఆర్వో ప్లాంట్ నిర్వహణ సమయంలో వచ్చే వృథా నీరు బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుచేయాలి. చాలాచోట్ల ఈ వ్యవస్థలు ఏర్పాటుచేయగా, కొన్నిచోట్ల లేకపోవడంతో ప్లాంట్లు ఇప్పటికీ అమర్చలేదు. దీనిపై ప్రశ్నిస్తే ఇంజనీరింగ్ అధికారులు మౌనం వహిస్తున్నారు.

ఆర్వో ప్లాంట్ నిరంతరం పనిచేయాలంటే విద్యుత్ సరఫరా అవసరం. ప్రతి ఎనిమిది నుంచి 10 నెలల మధ్యన రీఫిల్స్, మెంబరెన్స్‌లు మార్చాల్సిందే. ఇందుకు కనీసం రూ.8 వేల వరకు ఖర్చవుతుంది. నెలకు 100 యూనిట్ల నుంచి 150 యూనిట్ల వరకు విద్యుత్ అవసరం. ఈ ఖర్చు సంబంధిత పాఠశాల నిధుల నుంచి భరించాలి. అయితే 90 శాతం పాఠశాలల్లో నిధుల సమస్య ఉంది. ఈ నేపథ్యంలో పనిచేసినంతకాలం ఆర్వోప్లాంట్లను వినియోగించారు. నిర్వహణను పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. ప్లాంట్ల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారుల దృష్టికి తీసుకెళ్లలేదని చెబుతున్నారు. ప్లాంట్ల నిర్వహణకు ఖర్చు ఎక్కువ అవుతుందని గత పాలకులు, ఉన్నతాధికారులు ఆలోచించలేదు. కేవలం కమిషన్ల కక్కుర్తితో అప్పట్లో ఆర్వో ప్లాంట్లు కొనుగోలుచేశారనే ఆరోపణలున్నాయి. ప్రస్తుతం పాఠశాల గోడలకు దిష్టిబొమ్మల్లా ఇవి దర్శనమిస్తున్నాయి. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం భావిస్తున్నందున ఆర్వోప్లాంట్లు వినియోగంలోనికి తీసుకురావాల్సి ఉంది. కాగా జిల్లాలో ప్లాంట్ల నిర్వహణ, ఇతర అంశాలను పాఠశాలల వారీగా సేకరిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదించి, ప్లాంట్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అనుబంధంపై సందేహం?

ఏయూ అనుబంధ కాలేజీల ర్యాటిఫికేషన్ పక్కాగా జరిగేనా

ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో 304 డిగ్రీ, బీఈడీ, పీజీ, లా, ఇతర కాలేజీలు వీటిలోని అనేక కాలేజీల్లో కనీస మౌలిక వసతులు, సదుపాయాలు కొరత కొన్నిచోట్ల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అందుబాటులోని లేని ఫ్యాకల్టీ కాలేజీలు తనిఖీలకు కమిటీలు వేయాలని వైస్ చాన్సలర్‌కు ఫైల్ పెట్టిన సీడీసీ పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తే అడ్డగోలు కాలేజీలకు చెక్ చెప్పేందుకు అవకాశం అనుబంధ కళాశాలలకు ధ్రువీకరణ/గుర్తింపు (ర్యాటిఫికేషన్) ప్రక్రియను ఆంధ్ర విశ్వవిద్యాలయం మరింత పకడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. అనేక కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, సిబ్బంది ఉండడం లేదు. అయినప్పటికీ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తూ వచ్చారు. ఈ ఏడాదైనా పక్కాగా తనిఖీలు జరిగేలా వైస్‌చాన్సలర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో 304 డిగ్రీ, పీజీ, బీఈడీ, లా, ఇంజనీరింగ్ (ఏడు) కళాశాలలు ఉన్నాయి. ఏయూ అనుబంధ కాలేజీలుగా గుర్తింపు ఇవ్వాలంటే వర్సిటీకి చెందిన అధికారుల బృందం వాటిని సందర్శించాలి. కాలేజీ భవనాలు, వాటి స్థితిగతులు, విద్యార్థులకు సంబం ధించిన మౌలిక వసతులు కల్పన, సిబ్బంది సంఖ్య, వారి అర్హతలు, మైదానం వంటి అంశాలను పరిశీలించాలి. కాలేజీ నిర్వహణకు అవసరమైన సదుపాయాలు, వసతులు ఉంటేనే ధ్రువీకరణ ఇవ్వాలి. ఒకవేళ ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు సదరు కాలేజీలకు అవకాశం ఇవ్వొచ్చు. గడువులోగా ఆయా లోపాలను సరిచేసుకోకుంటే ఆయా కాలేజీలను ర్యాటిఫై చేయాల్సిన అవసరం ఉండదు.

చూసీ చూడనట్టు వ్యవహరిస్తారా?

ఏయూ పరిధిలో ర్యాటిఫికేషన్ ప్రక్రియ తూతూమంత్రంగా సాగుతుందన్న విమర్శలు ఉన్నాయి. ఇందుకోసం వర్సిటీ అధికారులు ఒక్కో కాలేజీకి ఇద్దరు చొప్పున సీనియర్ ప్రొఫెసర్లను పంపిస్తారు. అయితే, ఈ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా నిర్వహించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అనేకచోట్ల సరైన సౌకర్యాలు లేకుండానే కాలేజీలు నిర్వహిస్తున్నారు. బీఈడీ, బీపీఈడీ, లా వంటి కోర్సులు నిర్వహించే కళాశాలల్లో మౌలిక సదుపాయాలు ఉండడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నగరంతో పాటు విజయనగరం జిల్లాలో అనేకచోట్ల ఈ తరహా కాలేజీలు ఉన్నా ఏయూ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. వచ్చే ఏడాది 'గుర్తింపు'నకు సంబంధించి కాలేజీల తనిఖీకి అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్‌కు కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీడీసీ) ఫైల్ పెట్టింది. కాలేజీల తనిఖీలకు కమిటీలు వేయాలని కోరింది.

# సినిమా



## 5 లక్షలు అవసరమై అర్ధరాత్రి ఆ హీరోకు ఫోన్ చేశా.

మంచు మనోజ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సిల్వర్ స్క్రీన్ పై ఎంత సరదాగా కనిపిస్తాడో రియల్ లైఫ్ లోనూ అంతే జోవియల్ గా ఉంటాడు. తన తోటి నటీనటులతో ఎంతో సరదాగా ఫన్నీగా ఉంటాడు. కాగా చాలా ఏళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్ భైరవం సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడు. అయితే ఆ సినిమా పెద్దగా ఆడలేదు. ఆ తర్వాత తేజ సజ్జా నటించిన మిరాయ్ లో పవర్ ఫుల్ విలన్ గా అదరగొట్టాడు మనోజ్. ఇందులో అతని నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం డేవిడ్ రెడ్డి అనే డిఫరెంట్ మూవీ షూటింగ్ తో బిజీ బిజీగా ఉంటున్నాడు మంచు మనోజ్. కాగా మంచు, మెగా ఫ్యామిలీల మధ్య విభేదాలున్నాయని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ మంచు, మెగా హీరోలు మాత్రం ఎంతో కలివిడిగా ఉంటారు. ముఖ్యంగా మంచు మనోజ్ కు మెగా హీరోలతో మంచి అనుబంధం ఉంది. ఆ మధ్యన మంచు మనోజ్ 'అహం బ్రహ్మాస్మి' అనే కొత్త సినిమా ప్రారంభోత్సవంలో రామ్ చరణ్ సందడి చేశారు. అయితే దురదృష్టవశాత్తూ ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది. ఈ క్రమంలో రామ్ చరణ్ చేసిన సాయం గురించి ఓ సందర్భంలో మంచు మనోజ్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి.కొన్నేళ్ల క్రితం నేను ఓ కోర్స్ నేర్చుకునేందుకు అమెరికాకు వెళ్లాను. ఆ టైంలో దుబాయ్‌లో ఉంటున్న ఓ ఫ్యామిలీకి వీసా కష్టాలు వచ్చాయి. ఇండియాకు తిరిగి రావడానికి డబ్బులు లేవు. ఓ ఐదు లక్షలు కావాలని నాకు ఫోన్ వచ్చింది. ఆ టైంకి నా దగ్గర కూడా డబ్బులు లేవు. బ్యాంక్ ఖాతా కూడా ఖాళీ అయిపోయింది. కానీ వాళ్లకు ఎలాగైనా సాయం చేయాలని అనుకున్నాను. వెంటనే రామ్ చరణ్ కు ఫోన్ చేశాను. అప్పుడు రామ్ చరణ్, చిరంజీవి ఇద్దరూ ఓ ప్రీమియర్ షోలో ఉన్నారు. ఫోన్ లిఫ్ట్ చేసిన రామ్ చరణ్ మెల్లిగా మాట్లాడుతూ.. ఏంటి ఈ టైంలో ఫోన్ చేశావ్ అని అడిగాడు. ఇలా అవసరం ఉంది.. డబ్బులు కావాలి అని పూర్తిగా చెప్పలోపు.. ఎంత కావాలి.. అకౌంట్ నంబర్ పంపు అని అన్నాడు. అంతే కేవలం నిమిషంలో చరణ్ డబ్బులు పంపించేశాడు' అని చెప్పుకొచ్చాడు మంచు మనోజ్. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



## ఈ పండ్లు ఆరోగ్యానికి ఒక సూపర్‌ఫుడ్!

ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అద్భుతమైన పండ్లలో లసోరా  ఒకటి. దీనిని తెలుగులో నక్కెర లేదా విరిగి పండు అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం కార్డియా మైక్సా . పైన చూడటానికి చిన్నవిగా, లోపల జిగురుగా ఉండే ఈ పండ్లు సాధారణంగా వేసవి కాలంలో లభిస్తాయి. ఈ చిన్న పండులో దాగున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నక్కెర పండులో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలోని ఔషధ గుణాలు బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడతాయి.

ఆరోగ్య ప్రయోజనాలు:

శ్వాసకోస వ్యాధుల నివారణ: ఉబ్బసం  దీర్ఘకాలిక దగ్గు మరియు జలుబుతో బాధపడేవారికి ఈ పండు మేలు చేస్తుంది. ఇది ఊపిరితిత్తులలోని శ్లేష్మాన్ని తొలగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు, వాపులు: వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు  తగ్గించడానికి నక్కెర పండును ఆయుర్వేదంలో వాడతారు. ఇది ఎముకల బలాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది.

కాలేయ రక్షణ: ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: దీనిలోని జిగురు పదార్థం మరియు ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం.

చర్మ వ్యాధులు: చర్మంపై వచ్చే అలర్జీలు, దురదలను తగ్గించడానికి ఈ పండు లోపలి గుజ్జును ఉపయోగిస్తారు.

నక్కెర పండును పచ్చడి రూపంలో లేదా ఎండబెట్టి వడియాలుగా కూడా చేసుకుంటారు. సీజనల్‌గా దొరికే ఇలాంటి దేశీ పండ్లను తినడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి, మీకు ఎక్కడైనా ఈ నక్కెర చెట్టు



కనిపిస్తే, ఆ పండ్లను సేకరించి మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది.  ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

## బుమ్రాకు రెస్ట్.. కొత్త కుర్రాళ్లకు ఛాన్స్



ఐపీఎల్ 2026 సందడి ముగియగానే టీమిండియా మళ్లీ వైట్ డ్రెస్సులో మెరవనుంది. అఫ్గానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత సెలక్టర్లు కసరత్తు మొదలుపెట్టారు. జూన్ 6 నుంచి 10 వరకు చండీగఢ్‌లోని ముల్లాంపూర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పేరుతో సీనియర్లకు విశ్రాంతి ఇస్తారని అందరూ భావించినా, తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం బీసీసీఐ ఈ మ్యాచ్ కోసం దాదాపు ఫుల్ స్ట్రెంత్ టీమ్‌ను రంగంలోకి దించనుంది. దీని తర్వాత రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ కూడా జరగనుంది.టీమిండియా మెడికల్ టీమ్ నుంచి ఫిట్‌నెస్ రిపోర్ట్ రావడంతో సీనియర్ ఆటగాళ్లంతా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో యువ స్టార్ శుభ్‌మన్ గిల్ జట్టును నడిపించనున్నాడు. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో రిషబ్ పంత్ తన మార్క్ బ్యాటింగ్‌తో అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడేందుకు రెడీ అవుతున్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

నెంబర్-3 స్థానం విషయంలోనే ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజా నివేదికల ప్రకారం.. యంగ్ బ్యాటర్ సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టి, దేవదత్ పడిక్కల్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. పడిక్కల్ రంజీ ట్రోఫీలో, ఇతర దేశీయ క్రికెట్ టోర్నమెంట్లలో వరుస సెంచరీలతో ఫామ్‌లో ఉన్నాడు. అందుకే సుదీర్ఘ ఫార్మాట్‌లో అతనికి మరో అవకాశం ఇచ్చి పరీక్షించాలని టీమ్ మేనేజ్‌మెంట్



భావిస్తోంది.బౌలింగ్ విభాగంలో మాత్రం కొన్ని కీలక మార్పులు కనిపిస్తున్నాయి. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. త్వరలో జరగబోయే కీలక సిరీస్‌ల దృష్ట్యా అతనిపై ఒత్తిడి పడకుండా చూడాలని సెలక్టర్లు నిర్ణయించారు. రంజీల్లో అదరగొట్టిన ఆకిబ్ నబీకి ఈ టెస్టులో అరంగేట్రం చేసే అవకాశం దక్కవచ్చు. అలాగే మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలు ఐపీఎల్ తర్వాత ఫిట్‌నెస్‌ను బట్టి జట్టులో చేరనున్నారు. మహమ్మద్ షమీ, అన్షుల్ కాంబోజ్ కూడా రేసులో ఉన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 సంచిక : 168 బుధవారం 13- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## 24 గంటల్లో కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్

- జాప్యాలకు చెక్... ఆన్‌లైన్ విధానానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**ఏపీ,అమరావతి, మే 12(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఆంధ్ర రాష్ట్రంలో కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇకపై 24 గంటల్లో పూర్తి చేసేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనవసర జాప్యాలు జరుగుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వేలాది వాహనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇకపై డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన తర్వాత, ఫ్యాన్సీ నంబర్ కోరకపోయిన వాహనాలకు సంబంధించిన దరఖాస్తులను రవాణాశాఖ అధికారులు 24 గంటల్లో పరిశీలించి ఆమోదించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే నిర్ణీత గడువులోగా అధికారులు స్పందించని పక్షంలో, 24 గంటల అనంతరం రిజిస్ట్రేషన్ స్వయంచాలకంగా ఆమోదం పొందినట్లుగా పరిగణించే కొత్త విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెలవు దినాల్లో కూడా ఆన్‌లైన్ ద్వారా ఆమోదాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. రవాణాశాఖ రూపొందించిన ఈ కొత్త విధానానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తీసుకురానున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## గంగమ్మ జాతర వేడుకలు ప్రారంభం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** నగరంలో నడివీధి గంగమ్మ జాతర వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు కుటుంబ సభ్యులు తొలి పూజ నిర్వహించి.. ఈ జాతర వేడుకలను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దంపతులు కూడా ఈ తొలి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ జాతర వేడుకల్లో మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు పోటెత్తారు.జాతర మంగళ, బుధవారం రెండు రోజులపాటు కొనసాగనుంది. స్థానికలే కాకుండా.. పొరుగు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఈ జాతరకు తరలి వస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

ఈ జాతర నిర్వహించే బజారువీధి, కొంగారెడ్డిపల్లె, మురకంబట్టు, గిరింపేట తదితర ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. గంగమ్మ జాతర జరిగే ప్రాంతాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు.



## సమాజ రక్షణే లక్ష్యం... అవగాహనతోనే భద్రమైన భవిష్యత్.!

### సైబర్ నేరాలు, మహిళా భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించిన పోలీసులు

**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 12(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలు మరియు బాలలపై జరుగుతున్న దాడులు, సోషల్ మీడియా వ్యసనాలు, కుటుంబ వ్యవస్థపై సెల్‌ఫోన్ల ప్రభావం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమిషనర్ ఎస్ వీ రాజశేఖర బాబు ఐపీఎస్ సూచనలమేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.సుబ్రహ్మణ్యం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ భద్రత, మహిళా రక్షణ, బాలల సంరక్షణ, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, ఇంటర్నెట్ మోసాలు, కుటుంబ విలువల పరిరక్షణ వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.అలాగే మహిళా పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వాసవి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 112, మహిళల సహాయార్థం 181, పిల్లల రక్షణ కోసం 1098 హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించాలని సూచించారు. సమాజంలో శాంతి, భద్రతలను కాపాడటానికి ప్రజల్లో చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ సత్యవతి,సబ్ ఇన్స్పెక్టర్ రవివర్మ,మరియు పోలీస్ సిబ్బంది,మహిళా



పోలీసులు,మహిళలు,మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

## వచ్చే రెండు రోజుల్లో బలపడే అవకాశం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** ఉత్తర శ్రీలంక తీరంలోని నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో మరింత బలపడనుంది. భారత వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థతోపాటు ఇతర వాతావరణ మోడళ్ల అంచనా ప్రకారం.. రానున్న రెండు రోజుల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలోకి ప్రవేశించి 16వ తేదీ తరువాత అక్కడ వాయుగుండంగా బలపడనుంది. వాయవ్య దిశ నుంచి బలమైన గాలులు వీస్తున్నందున అల్పపీడనం బంగాళాఖాతంలోనే తూర్పు వైపు పయనిస్తుందని ఇస్రో వాతావరణ నిపుణుడు తెలిపారు. దీని ప్రభావం కోస్తా, రాయలసీమలపై పెద్దగా ఉండదన్నారు. అక్కడక్కడా వర్షాలు పడతాయన్నారు. 16వ తేదీ తరువాత వాయుగుండంగా మారనున్నందున అండమాన్ నికోబార్ దీవులు, అండమాన్ సముద్రం పరిసరాల్లోకి నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు వెల్లడించారు. 17వ తేదీ నుంచి 2–3 రోజులపాటు దక్షిణ కోస్తా, రాయలసీమ, తెలంగాణ, ఉత్తర కర్ణాటకల్లో వడగాడ్పులు వీయడంతో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు అటుఇటుగా నమోదవుతాయన్నారు. సోమవారం కోస్తా, సీమల్లో ఎండ తీవ్రత, ఉక్కపోత కొనసాగాయి. వాతావరణ అనిశ్చితితో పలుచోట్ల వర్షాలు కురిశాయి.

17 నాటికి అండమాన్‌కు రుతుపవనాలు

ఈ వారం చివరినాటికి అంటే.. 17వ తేదీకల్లా అండమాన్ నికోబార్ దీవులు, అండమాన్ సముద్రం, దక్షిణ బంగాళాఖాతంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ సోమవారం రాత్రి ప్రకటన విడుదల చేసింది. సాధారణంగా మే 20 నాటికి అండమాన్ నికోబార్ దీవులను రుతుపవనాలు తాకాలి.

కోస్తాలో తేలికపాటి వర్షాలు అల్పపీడనం ప్రభావంతో మంగళవారం కోస్తా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో వర్షాలు పడతాయని పేర్కొంది. అల్లూరి, పోలవరం జిల్లాల్లోని పలు మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వివరించింది.

## పేదల పొలాలకు బాటలు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు మైలురాయిగా నిలిచిన ఉపాధి హామీ పథకం మరో ముందడుగు వేస్తోంది. మౌలిక వసతులంటే సిమెంట్ రోడ్డు, డ్రైన్లు, భవనాల నిర్మాణమే కాదు, పేదల పొలాల్లోకి రహదారి సౌకర్యం కల్పించి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆదాయం పెంచాలని నిర్ణయించింది. కూటమి సర్కారు వచ్చిన తర్వాత మొదట సిమెంట్ రోడ్లు 4 వేల కి.మీలు నిర్మించారు. రెండో ఏడాది సిమెంట్ రోడ్లతో పాటు తారురోడ్లు, మ్యాజిక్‌డ్రైన్లు 6 వేల కి.మీల మేర నిర్మించారు. ఇవన్నీ ఉపాధి పథకంలో మెటీరియల్ నిధులతో నిర్మించినవే. అయితే ఈ ఏడాది గ్రామీణ ప్రాంతాల్లో బాగా ఉపయోగపడే పుంతరోడ్లపై దృష్టి సారించారు. జిల్లాల్లో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది 10 వేల కి.మీ మేర మట్టిరోడ్లు నిర్మించాలని యోచిస్తున్నట్లు సమాచారం.

ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా..

ఉపాధి పథకంలో మెటీరియల్ నిధులతో పలు రకాల కమ్యూనిటీ, వ్యక్తిగత ఆస్తుల కల్పనకు సంబంధించిన పనులు చేపట్టే అవకాశముంది. దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా మన రాష్ట్రంలో ఈ పథకం ద్వారా వివిధ రకాల పనులు చేపట్టారు. కూటమి సర్కార్ వచ్చిన తర్వాత సుమారు 40 వేలకు పైగా పశువులకు షెడ్లు నిర్మించి ఆశ్రయం కల్పించారు. అంతే కాకుండా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో మూగ జీవాలకు ఎండాకాలంలో ప్రతి గ్రామంలోనూ తాగునీటికి ఇబ్బంది లేకుండా తాగునీటి తొట్టెలు నిర్మించారు. సిమెంట్‌రోడ్లతో పాటు మ్యాజిక్ డ్రైన్లు, ఉద్యానవన పంటలు అభివృద్ధి చేశారు. అయితే గ్రామాల్లో మట్టిరోడ్లు కావాలని పేద రైతులు కోరుతున్నారు. ఈమేరకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడంతో, మట్టిరోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టారు.

దారులు లేక పొలాల్లో ఇబ్బందులు

గ్రామీణ ప్రాంతాల్లో పొలాల మధ్య రహదారి సమస్య ఎన్నో ఏళ్లుగా పట్టి పీడిస్తోంది. దారులున్నా.. అవి ఆక్రమణకు గురికావడంతో పొలాల్లో పండిన పంటలు మార్కెట్‌కు చేరాలంటే వ్యయం అధికమవుతోంది. అంతే కాకుండా ప్లాన్‌లో ఉన్న దారులను సైతం కొందరు ఆక్రమించుకోవడంతో గ్రామాల్లోని పొలాల మధ్య దారుల వివాదాలు పెరిగాయి. అలాంటి చోట్ల మట్టిరోడ్లు రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశముందంటున్నారు. చాలా చోట్ల రైతులు మాగాణుల్లో సైతం రోడ్లు లేక రవాణా కోసం రెట్టింపు వ్యయం చేయాల్సి వస్తోంది. పొలాల్లోకి మట్టిరోడ్లు వేయడం ద్వారా వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించే అవకాశముందంటున్నారు.

# సింగపూర్ సహకారంతో అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి



**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** రాజధాని అమరావతిలో సింగపూర్‌లోని ఆధునిక పుంగోల్ తరహా ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మిస్తామని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా దేశానికే ఓ రోల్ మోడల్ టౌన్‌షిప్‌గా నిలుస్తుందని చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన సోమవారం అక్కడి వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ (జేఐఎస్సీ) సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు సహాయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమీకృత టౌన్‌షిప్ విధివిధానాల్లో వేగాన్ని పెంచాలని జాయింట్ ఇంప్లిమెంటేషన్ వర్కింగ్ కమిటీ (జేఐడబ్ల్యూసీ)ని కోరారు. సింగపూర్ సహకారంతో అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని చెప్పారు. దీని అభివృద్ధికి ఆసక్తిగల భాగస్వాములను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. అమరావతి రాజధానికి ఇప్పుడు చట్టబద్ధత ఉందని, ఇది అమరావతిలో పెట్టుబడులకు మదుపరులలో విశ్వాసాన్ని పెంచుతుందని వివరించారు. రాష్ట్రం నుంచి సింగపూర్ ద్వారా ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని కోరారు. సింగపూర్ సన్‌టెక్ సిటీ తరహాలో ఆంధ్రప్రదేశ్‌ను కూడా మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్ అండ్ ఎగ్జిబిషన్ (మైస్) గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నామన్నారు. రాష్ట్రంలో రియల్‌టైమ్ గవర్నెన్స్‌ను బలోపేతం చేయడానికి సింగపూర్ అనుభవాన్ని ఉపయోగించుకుంటామని చెప్పారు.

సింగపూర్–ఏపీ మధ్య పటిష్ఠ భాగస్వామ్యం

సింగపూర్– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య ఇప్పుడు పటిష్ఠమైన భాగస్వామ్యం నెలకొందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. భాగస్వామ్య ఒప్పందాల్లోని అంశాల అమలుపై వర్కింగ్ గ్రూపుల ద్వారా ప్రతినెలా సంప్రదింపులు జరుగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర మంత్రులు ఆరుగురు రెండు వారాల క్రితం సింగపూర్–ఏపీ గవర్నెన్స్ ఎక్సలెన్స్ (ఎస్ఏజీఈ) కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు శిక్షణా తరగతులకు హాజరై పరిపాలనలో తమ అనుభవాలను పంచుకున్నారని వెల్లడించారు. రాష్ట్రానికి చెందిన 37 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తాజాగా శిక్షణను పూర్తి చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ టౌన్‌షి?ప, అమరావతి ఎకనామిక్ రీజియన్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్/రియల్ టైమ్ గవర్నెన్స్‌పై గత నవంబరులో సింగపూర్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుందని వివరించారు. ఈ ఎంవోయూ పురోగతిని నిరంతరం సమీక్షించేందుకు జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ భేటీలో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమలు, విదేశాంగ మంత్రి గాన్ సియో హువాంగ్, సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, సింగపూర్ కో–ఆపరేటివ్ ఎంటర్‌ప్రైజ్ డిప్యూటీ చీఫ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టే లియాన్ చూ, ఎంటర్ ప్రైజెస్ సింగపూర్ సౌత్ ఆసియా డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆడ్రీ టాన్, భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, రాష్ట్ర ఆర్థిక ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఈవెంట్ల అనుమతులు

ఏపీని ప్రపంచస్థాయి మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్ అండ్ ఎగ్జిబిషన్ (మైస్) కేంద్రంగా మార్చడమే లక్ష్యమని లోకేశ్ వెల్లడించారు. సింగపూర్ సన్‌టెక్ సిటీని సందర్శించి.. డీపీ అర్బన్ ఆర్కిటెక్ట్ సంస్థ డైరెక్టర్ ఆనందన్ కరుణాకరన్‌తో భేటీ అయ్యారు. అంతర్జాతీయ స్థాయి ఈవెంట్ల కేంద్రంగా ఏపీని మార్చేందుకు డెడికేటెడ్ మైస్ పాలసీ రూపొందిస్తున్నామని ప్రకటించారు. అంతర్జాతీయ ఈవెంట్ నిర్వాహకులకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తామన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో ప్రత్యేక బ్యూరోలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

పోర్టు వాణిజ్య కారిడార్ ప్రారంభించండి

సింగపూర్–ఏపీ మధ్య పోర్టు ఆధారిత వాణిజ్య కారిడార్‌ను ప్రారంభించాలని కమోడిటీస్ ఇంటెలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో గ్లోరియా డూను లోకేశ్ కోరారు. ప్రపంచంతో ఏపీ వాణిజ్య అనుసంధానానికి సహకారం కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు పెంచాలనే లక్ష్యంతో ప్రస్తుతం పోర్టు ఆధారిత పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టిపెట్టామని చెప్పారు. కాగిత రహితంగా, పారదర్శకతతో కూడిన ఎగుమతుల కోసం సీఐసీ బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫాంతో సింగపూర్ నుంచి విశాఖ లేదా కృష్ణపట్నం మధ్య ఓ పైలట్ డిజిటల్ కారిడార్‌ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు మిర్చితో పాటు ఇతర సరుకుల ఎగుమతులకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు ఎగుమతిదారులు, సీఐసీ, ఎంటర్‌ప్రైజ్ సింగపూర్, ఎస్‌జీఎక్స్‌లతో కలసి ఏపీ–సింగపూర్ జాయింట్ కమోడిటీ ట్రేడ్ రౌండ్ టేబుల్‌ను నిర్వహించాలని ప్రతిపాదించారు. లోకేశ్ ప్రతిపాదనలు పరిశీలిస్తామని సీఐసీ ప్రతినిధులు చెప్పారు.

పుంగోల్ ప్రాముఖ్యం ఇదీ

సింగపూర్ ఈశాన్య ప్రాంతంలో మొట్టమొదటి సారిగా స్మార్ట్, సుస్థిరమైన పుంగోల్ డిజిటల్ డిస్ట్రిక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఇది సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో జేటీసీ బిజినెస్ పార్కులను అనుసంధానిస్తుంది. సైబర్ సెక్యూరిటీ, ఏఐ, రోబోటిక్స్‌కు పుంగోల్ టెక్ హబ్‌గా పనిచేస్తుంది. పరిశ్రమలు, విద్యాసంస్థలు, పచ్చని వాతావరణాన్ని మేళవించడం ద్వారా 28 వేల ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా దీనిని 2025లో ప్రారంభించారు. ఈ ఎకో టౌన్‌లో గ్రీన్ బిల్డింగ్‌లు, నీటి సంరక్షణ పద్ధతులు, ఆధునికంగా వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు ఉన్నాయి. శక్తి వినియోగాన్ని, స్మార్ట్ పరిష్కారాలకు దీనిని ఓ లివింగ్ ల్యాబ్‌గా రూపొందిస్తున్నారు. ఇక్కడి పార్కులు, రెస్టారెంట్లు, తీర ప్రాంతంలోని ఆహ్లాదకర వాతావరణం సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. మెట్రో రైళ్లు, అధునాతన రోడ్ల ద్వారా దేశంలోని ఇతర ప్రాంతాలకు సులువుగా చేరుకోవచ్చు. ఒకప్పుడు మత్స్యకారుల గ్రామంగా ఉన్న పుంగోల్ ఇప్పుడు ఆధునిక జీవనానికి నమూనాగా నిలుస్తోంది.



# పెదపాడుకు కొత్త స్కూల్ భవనం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటూ ఏలూరు జిల్లాలోని పెదపాడు పాఠశాలకు కొత్త భవనం నిర్మించారు. 'అడవితల్లి బాట' కార్యక్రమ ప్రారంభోత్సవ సమయంలో ఆయన ఇచ్చిన మాట మేరకు పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయించారు.

రూ. 17.50 లక్షలతో కొత్త భవనం..

ఏలూరు జిల్లా పెదపాడు పాఠశాలకు సుమారు రూ. 17.50 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కొత్త భవనం నిర్మించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

అడవితల్లి బాటలో ఇచ్చిన హామీ..

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సమయంలో స్థానిక ప్రజలకు, విద్యార్థులకు పవన్ కల్యాణ్ పాఠశాల భవనం నిర్మాణంపై హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తూ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

త్వరలో విద్యార్థులకు అందుబాటులోకి..

ఈ కొత్త పాఠశాల భవనం వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి విద్యార్థులకు అందుబాటులోకి రానుందని అధికారులు ప్రకటించారు. విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన తరగతి గదులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

స్థానికుల హర్షం..

పాఠశాల కొత్త భవనం నిర్మాణంతో స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు అభినందిస్తున్నారు.

విద్యా రంగంపై ప్రభుత్వం దృష్టి..

ఏపీ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల మౌలిక వసతుల మెరుగుదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# డీలర్ అప్‌లోడ్ చెయ్యగానే ఆర్టీవోకు..

**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** కొత్త వాహనం కొన్నారా..? రిజిస్ట్రేషన్ కోసం గతంలో వలే రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదు. మీ వాహనాన్ని ఒక్కరోజులోనే రిజిస్ట్రేషన్ చేసేలా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొనుగోలుదారులు డీలర్ వద్ద వాహనం కొనగానే తగిన డాక్యుమెంట్లను 'వాహన్' పోర్టల్‌లో అప్‌లోడ్ చెయ్యాలి. పోర్టల్‌లో ఆ వివరాలు చూసుకుని అన్నీ సక్రమంగా ఉంటే ఆర్టీవో ఆమోదం తెలుపుతారు. వాహనానికి వెంటనే నంబర్ ఇచ్చేస్తారు. ఏదైనా కారణాలతో ఆర్టీవో ఆమోదించకుండా ఉంటే ఆ వాహనానికి ఆటోమెటిక్‌గా నంబర్ కేటాయిస్తారు. ఒకవేళ ఫ్యాన్సీ నంబర్ల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వాటి విలువ ఆధారంగా కేటాయిస్తారు. ఒకే నంబర్‌ను ఎక్కువ మంది కోరుకుంటే ఆన్‌లైన్ వేలంలో ఎక్కువ మొత్తం కోట్ చేసిన వారికి ఆ నంబర్ కేటాయిస్తారు. రాష్ట్ర విభజన తర్వాత 2017లో చంద్రబాబు ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ప్రభుత్వం మారడం, కరోనా వల్ల ఈ ప్రక్రియ రాష్ట్రంలో ఆగిపోయింది. అయితే 2022లో కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అయినప్పటికీ అప్పటి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం హయాంలో తిరిగి పాత విధానం మొదలైనా కొందరు అధికారులు జాప్యం చేస్తుండటంతో పాతిక వేలకు పైగా వాహనాలకు రిజిస్ట్రేషన్ నెలల తరబడి పెండింగ్‌లో ఉంది. దీంతో వాహనదారుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. అప్రమత్తమైన రవాణా శాఖ ఆర్టీఏ వద్ద 24గంటలకు మించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ఫైలు పెండింగ్‌లో పెట్టరాదంటూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆటోమెటిక్‌గా ఆమోదం పొందితే డీలర్ అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లు కచ్చితమైనవి కాకపోతే, దానికి ఎవరు బాధ్యత వహిస్తారనే ప్రశ్న రవాణా వర్గాల్లో వినిపిస్తోంది. ఒక ఆర్టీవో కార్యాలయం నుంచి ఎక్కువ ఫైళ్లు ఆటోమెటిక్‌గా ఆమోదం పొందితే అందుకు కారణాలు తప్పనిసరిగా చెప్పాల్సిందేనని, చెప్పకపోతే ఆ ఫైలులో నకిలీ డాక్యుమెంట్లు ఉన్నా సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్న నిబంధన జీవోలో ఎక్కడా లేదని రవాణా శాఖ అధికారులే చెబుతున్నారు. సెలవు రోజుల్లోనూ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ఫైళ్లు ఆమోదం తెలపాల్సిందేనన్న నిబంధనపై ఆర్టీఏ అధికారులు పెదవి విరుస్తున్నారు.



# 5 రాష్ట్రాల ఎలక్షన్స్‌తో పెరిగిన ఉపసంహారణలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నగదు ఉపసంహారణలు పెరిగిపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు బ్యాంకుల్లో కొన్ని రోజులుగా కరెన్సీ కష్టాలు నెలకొన్నాయి. అయితే, సోమవారం సాయంత్రానికి కొంత ఉపశమనం లభించినట్టు తెలిసింది. ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో.. ప్రచార వ్యయం, అభ్యర్థుల ఖర్చు, నగదు పంపిణీ ఇలా అనేక కారణాలతో ఉపసంహారణలు పెరిగాయి. ఆయా బ్యాంకులకు ఆర్బీఐ నుంచి పెద్ద మొత్తంలో నగదు వెళ్లినట్టు సమాచారం. దీంతో ఎన్నికలు లేని రాష్ట్రాల్లో నగదుకు కొరత ఏర్పడింది. వాస్తవానికి ఎలక్షన్ల సమయంలో బ్యాంకుల నుంచి అసాధారణ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు జరగకుండా చూస్తారు. కానీ, ఈ దఫా బ్యాంకుల నుంచి చిన్న మొత్తాల రూపంలో నగదు ఉపసంహారణ చేయించటం ద్వారా రాజకీయ పార్టీల అభ్యర్థులకు డబ్బులు చేరినట్టు తెలుస్తోంది. దీంతో ఒక్కసారిగా నిల్వలు తగ్గిపోవటంతో బ్యాంకులు ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. వరుస సెలవులు కూడా ఈ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. బ్యాంకులు, ఏటీఎం విత్‌డ్రాయల్స్ కోసం తగినంత డబ్బు లేకపోవటంతో వినియోగదారులు ఇరకాటంలో పడ్డారు. ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున నగదు డ్రా చేయటంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని బ్యాంకుల అధికారులు తెలిపారు.

స్పందించిన ఆర్బీఐ

ప్రస్తుతం నెలకొన్న కరెన్సీ కొరత నేపథ్యంలో ఆర్‌బీఐ తన దగ్గర ఉన్న డబ్బును కరెన్సీ చెస్ట్‌లకు పంపిస్తోంది. అయితే, నగదు చెస్ట్‌లకు రావటంలో కూడా జాప్యం



జరుగుతున్నట్టు తెలిసింది. దీనికితోడు ప్రతి శుక్రవారం బ్యాంకుల్లో నగదు ఉంచకపోవడం, శని, ఆదివారాలు సెలవు దినాలు కావటంతో సోమవారం సొమ్ములు లేక.. వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. కాగా, ఎట్టకేలకు సోమవారం సాయంత్రానికి కరెన్సీ చెస్ట్‌ల నుంచి డబ్బు రావటంతో బ్యాంకులు ఊపిరి పీల్చుకున్నాయి. అయితే, వినియోగదారులు, బ్యాంకుల అవసరాలకు సరిపడా డబ్బులు వచ్చాయా?.. లేక, ఇంకా కొరత ఉందా? అన్నది మంగళవారం తెలియనుంది.

# శబ్ధ కాలుష్యాన్ని ఉపేక్షించబోం: రఘురామకృష్ణరాజు




**క్రైం కౌంటర్ న్యూస్ మే 12:** అనుమతులు లేకుండా జనావాసాల్లో నిర్మించిన అనధికార చర్చిల వల్లే రాష్ట్రంలో అనర్థాలు సంభవిస్తున్నాయని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తెలిపారు. కాళ్ల మండలం పెద అమిరంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. 'సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో చర్చిలు, కొన్ని దేవాలయాల మైకుల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. ఎక్కువమంది అదే సమస్యను తీసుకురావడంతో విస్తృత సమస్యగా పరిగణించి వాటిపై చర్యలకు ఉపక్రమించాలని రాష్ట్ర డీఐజీ, పొల్యూషన్ కంట్రోల్ చైర్మన్‌కు ఫిర్యాదు లేఖ అందించాం. చట్టప్రకారం ఏడాదికి 15 రోజులు మాత్రమే పోలీసుల అనుమతితో మైకులు నిర్దిష్ట డెసిబుల్స్‌లో వినియోగించాలి. చట్టాన్ని అతిక్రమించి ఇళ్ల మధ్యలో ఉన్న చర్చిలపై ప్రజలే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. నూతనంగా చర్చిలు, దేవాలయాలు నిర్మించాలంటే సొంత స్థలాల్లో పంచాయతీ తీర్మానం ఉండాలి, కలెక్టర్ అనుమతి పొందిన తర్వాత మాత్రమే నిర్మాణాలు చేపట్టాలి' అని స్పష్టం చేశారు. కాగా.. పాస్టర్ రాంబాబు వంటి వారు అనుమతులు లేకుండా ఇళ్ల మధ్యలో చర్చిలు ఏర్పాటు చేయడం వల్ల మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని రఘురామకృష్ణరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ బాలిక జీవితానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. రాంబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్లే ఇలాంటివి జరిగాయని మండిపడ్డారు.

# సినిమా



## 5 లక్షలు అవసరమై అర్ధరాత్రి ఆ హీరోకు ఫోన్ చేశా.

మంచు మనోజ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సిల్వర్ స్క్రీన్ పై ఎంత సరదాగా కనిపిస్తాడో రియల్ లైఫ్ లోనూ అంతే జోవియల్ గా ఉంటాడు. తన తోటి నటీనటులతో ఎంతో సరదాగా ఫన్నీగా ఉంటాడు. కాగా చాలా ఏళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్ భైరవం సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడు. అయితే ఆ సినిమా పెద్దగా ఆడలేదు. ఆ తర్వాత తేజ సజ్జా నటించిన మిరాయ్ లో పవర్ ఫుల్ విలన్ గా అదరగొట్టాడు మనోజ్. ఇందులో అతని నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం డేవిడ్ రెడ్డి అనే డిఫరెంట్ మూవీ షూటింగ్ తో బిజీ బిజీగా ఉంటున్నాడు మంచు మనోజ్. కాగా మంచు, మెగా ఫ్యామిలీల మధ్య విభేదాలున్నాయని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ మంచు, మెగా హీరోలు మాత్రం ఎంతో కలివిడిగా ఉంటారు. ముఖ్యంగా మంచు మనోజ్ కు మెగా హీరోలతో మంచి అనుబంధం ఉంది. ఆ మధ్యన మంచు మనోజ్ 'అహం బ్రహ్మాస్మి' అనే కొత్త సినిమా ప్రారంభోత్సవంలో రామ్ చరణ్ సందడి చేశారు. అయితే దురదృష్టవశాత్తూ ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది. ఈ క్రమంలో రామ్ చరణ్ చేసిన సాయం గురించి ఓ సందర్భంలో మంచు మనోజ్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి.కొన్నేళ్ల క్రితం నేను ఓ కోర్స్ నేర్చుకునేందుకు అమెరికాకు వెళ్లాను. ఆ టైంలో దుబాయ్‌లో ఉంటున్న ఓ ఫ్యామిలీకి వీసా కష్టాలు వచ్చాయి. ఇండియాకు తిరిగి రావడానికి డబ్బులు లేవు. ఓ ఐదు లక్షలు కావాలని నాకు ఫోన్ వచ్చింది. ఆ టైంకి నా దగ్గర కూడా డబ్బులు లేవు. బ్యాంక్ ఖాతా కూడా ఖాళీ అయిపోయింది. కానీ వాళ్లకు ఎలాగైనా సాయం చేయాలని అనుకున్నాను. వెంటనే రామ్ చరణ్ కు ఫోన్ చేశాను. అప్పుడు రామ్ చరణ్, చిరంజీవి ఇద్దరూ ఓ ప్రీమియర్ షోలో ఉన్నారు. ఫోన్ లిఫ్ట్ చేసిన రామ్ చరణ్ మెల్లిగా మాట్లాడుతూ.. ఏంటి ఈ టైంలో ఫోన్ చేశావ్ అని అడిగాడు. ఇలా అవసరం ఉంది.. డబ్బులు కావాలి అని పూర్తిగా చెప్పలోపు.. ఎంత కావాలి.. అకౌంట్ నంబర్ పంపు అని అన్నాడు. అంతే కేవలం నిమిషంలో చరణ్ డబ్బులు పంపించేశాడు' అని చెప్పుకొచ్చాడు మంచు మనోజ్. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



## ఈ పండ్లు ఆరోగ్యానికి ఒక సూపర్‌ఫుడ్!

ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అద్భుతమైన పండ్లలో లసోరా ఒకటి. దీనిని తెలుగులో నక్కెర లేదా విరిగి పండు అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం కార్డియా మైక్సా . పైన చూడటానికి చిన్నవిగా, లోపల జిగురుగా ఉండే ఈ పండ్లు సాధారణంగా వేసవి కాలంలో లభిస్తాయి. ఈ చిన్న పండులో దాగున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నక్కెర పండులో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలోని ఔషధ గుణాలు బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడతాయి.

ఆరోగ్య ప్రయోజనాలు:

శ్వాసకోశ వ్యాధుల నివారణ: ఉబ్బసం దీర్ఘకాలిక దగ్గు మరియు జలుబుతో బాధపడేవారికి ఈ పండు మేలు చేస్తుంది. ఇది ఊపిరితిత్తులలోని శ్లేష్మాన్ని తొలగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు, వాపులు: వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు తగ్గించడానికి నక్కెర పండును ఆయుర్వేదంలో వాడతారు. ఇది ఎముకల బలాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది.

కాలేయ రక్షణ: ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: దీనిలోని జిగురు పదార్థం మరియు ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం.

చర్మ వ్యాధులు: చర్మంపై వచ్చే అలర్జీలు, దురదలను తగ్గించడానికి ఈ పండు లోపలి గుజ్జును ఉపయోగిస్తారు.

నక్కెర పండును పచ్చడి రూపంలో లేదా ఎండబెట్టి వడియాలుగా కూడా చేసుకుంటారు. సీజనల్‌గా దొరికే ఇలాంటి దేశీ పండ్లను తినడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి, మీకు ఎక్కడైనా ఈ నక్కెర చెట్టు



కనిపిస్తే, ఆ పండ్లను సేకరించి మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

## బుమ్రాకు రెస్ట్.. కొత్త కుర్రాళ్లకు ఛాన్స్




ఐపీఎల్ 2026 సందడి ముగియగానే టీమిండియా మళ్లీ వైట్ డ్రెస్సులో మెరవనుంది. అఫ్గానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత సెలక్టర్లు కసరత్తు మొదలుపెట్టారు. జూన్ 6 నుంచి 10 వరకు చండీగఢ్‌లోని ముల్లాంపూర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పేరుతో సీనియర్లకు విశ్రాంతి ఇస్తారని అందరూ భావించినా, తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం బీసీసీఐ ఈ మ్యాచ్ కోసం దాదాపు ఫుల్ స్ట్రెంత్ టీమ్‌ను రంగంలోకి దించనుంది. దీని తర్వాత రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ కూడా జరగనుంది.టీమిండియా మెడికల్ టీమ్ నుంచి ఫిట్‌నెస్ రిపోర్ట్ రావడంతో సీనియర్ ఆటగాళ్లంతా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో యువ స్టార్ శుభ్‌మన్ గిల్ జట్టును నడిపించనున్నాడు. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో రిషబ్ పంత్ తన మార్క్ బ్యాటింగ్‌తో అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడేందుకు రెడీ అవుతున్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

నెంబర్-3 స్థానం విషయంలోనే ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజా నివేదికల ప్రకారం.. యంగ్ బ్యాటర్ సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టి, దేవదత్ పడిక్కల్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. పడిక్కల్ రంజీ ట్రోఫీలో, ఇతర దేశీయ క్రికెట్ టోర్నమెంట్లలో వరుస సెంచరీలతో ఫామ్‌లో ఉన్నాడు. అందుకే సుదీర్ఘ ఫార్మాట్‌లో అతనికి మరో అవకాశం ఇచ్చి పరీక్షించాలని టీమ్ మేనేజ్‌మెంట్




భావిస్తోంది.బౌలింగ్ విభాగంలో మాత్రం కొన్ని కీలక మార్పులు కనిపిస్తున్నాయి. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. త్వరలో జరగబోయే కీలక సిరీస్‌ల దృష్ట్యా అతనిపై ఒత్తిడి పడకుండా చూడాలని సెలక్టర్లు నిర్ణయించారు. రంజీల్లో అదరగొట్టిన ఆకిబ్ నబీకి ఈ టెస్టులో అరంగేట్రం చేసే అవకాశం దక్కవచ్చు. అలాగే మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలు ఐపీఎల్ తర్వాత ఫిట్‌నెస్‌ను బట్టి జట్టులో చేరనున్నారు. మహమ్మద్ షమీ, అన్షుల్ కాంబోజ్ కూడా రేసులో ఉన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.